15-12-82

FESTIVAL GRAND DISCOUNT SALE
ప్రత్యేక తగ్గింపు ధరలు
5% నుండి 20% వరకు
ఫ్రెన్స్ & కో., ఫోన్ నెం. 3410
ఎక్స్‌టెన్షన్ కౌంటర్
సూర్యారావుపేట, కాకినాడ.
V.I.P., Aristocrat, Safari, Suit Cases, Wet-Grinders, Water Filters, Washing Mechine and other home appliances.

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA - Regd. No. H HD 221—Licenced to Post without Prepayment — హైదరాబాదు — బుధవారం — 15-12-82 — సంపుటం: 69 — సంచిక: 251 — పేజీలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

యన్.జి.వో.లసమ్మెప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబర్ 14:

రాష్ట్రప్రభుత్వానికి, రాష్ట్ర పరిషత్తు ఉద్యోగుల సంయుక్త కార్యవర్గం నుండి నాయకులకు మధ్యజరిగిన చర్చలు నిష్ఫలమవటంతో మంగళవారం అర్ధరాత్రి నుంచి పరిషత్తు ఉద్యోగుల సమ్మె ప్రారంభమయింది.

రాష్ట్ర యన్.జి.వో.ల సంఘం కార్యదర్శి శ్రీ యస్. ముత్యాలరావు మంగళవారం అర్ధరాత్రి ఈ విషయం ప్రకటించారు.

ఉద్యోగుల కోర్కెలపై మంగళవారం మధ్యాహ్నంనుంచి చర్చలు ప్రారంభమైనాయి కాని అవి సఫలం కాలేదు.

తమ కోర్కెల సాధనకై నేటి అర్ధరాత్రినుండి నిరవధిక సమ్మె జరపాలన్న తమ నిర్ణయంలో ఎట్టి మార్పు లేదని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల సంయుక్త మండలి నాయకులు తెలిపారు.

ప్రభుత్వం గతంలో ఆమోదించిన కోర్కెలను అమలు జరపాలని సంయుక్త మండలిలోని 24 ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. వేతన నిర్ణయక సంఘాన్ని నియమించాలని, ఉద్యోగులకు 8.33 శాతం బోనస్ ఇవ్వాలని వీరు ముఖ్యంగా కోరుతున్నారు. ఈ సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల మంది ఉద్యోగులు పాల్గొంటారని వీరు చెబుతున్నారు.

ఇది ఇలా ఉండగా, సచివాలయ ప్రాంగణంలో ఆగస్టు 2 వ తేదీన ఉద్యోగులపై పోలీసులు జరిపిన లాఠీ ఛార్జీపై వెంటనే మేజస్ట్రేట్ విచారణకు ఉత్తర్వు చేయాలని, వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాలని ముఖ్యంగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం కూడా డిసెంబర్ 15 వ తేదీనుండి నిరవధిక సమ్మె జరపాలని నిర్ణయించారు.

తమ సంఘ 16 కోర్కెల పరిష్కార విషయమై ప్రభుత్వం మొండివైఖరి అవలంబించినందున ఈ నెల 10 వ తేదీన జరిగిన కార్యవర్గ సమావేశంలో 15 వ తేదీనుండి నిరవధిక సమ్మె జరపాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సచివాలయ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ బి. జగదీశ్వరరావు కార్యదర్శి శ్రీ శివరం సాంబశివరావు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

ఇలా ఉండగా ఆంధ్ర ప్రదేశ్ సచివాలయ ఉద్యోగుల సంఘం ఇచ్చిన సమ్మె పిలుపుకు మద్దతుగా 15 వ తేదీ నుండి నిరవధిక సమ్మెలో పాల్గొనాలని జంటనగరాల డ్రైవర్ల సంఘం తీర్మానించినట్లు జంటనగరాల డ్రైవర్ల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణ, ఇదే సంఘం సచివాలయ ప్రాంగణ సంయుక్త కార్యదర్శి శ్రీ ఖాజా హఫీజుద్దీన్ మరో ప్రకటనలో తెలిపారు.

ఇది ఇలా ఉండగా, ఐ.ఎన్.ఎ.యు. పిలుపుపై తాము సమ్మెలో పాల్గొనడం లేదని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థల తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇబ్రహీంఖాన్ ప్రకటించారు.

★ కార్లు ఎగుమతులో కొత్త రికార్డు

పశ్చిమ జర్మనీలో కార్ల ఎగుమతి కొత్త రికార్డు నందుకున్నది. ఈ సంవత్సరం మొదటి అర్ధ భాగంలో తయారైన కార్లలో పగానికి పైగా ఎగుమతి చేశారు. పశ్చిమ జర్మనీలో ఈ సంవత్సరం జూన్ వరకు 22,60,000వాహనాలనుతయారు చేశారు. అందులో 12,90,000 వాహనాలుఎగుమతిచేశారు. కార్లలో 56 శాతం, వ్యాపార వాహనాల్లో 66.1 శాతం ఎగుమతి అయ్యాయి.

గత సంవత్సరంలో ఇదే కాలంలో కంటే ఇది 24 శాతం ఎక్కువ. ఈ సంవత్సరం రెండవ అర్ధ భాగంలో కూడా కార్ల ఎగుమతి ప్రోత్సాహకరంగా ఉండగలదని భావిస్తున్నారు. దీనితోడుగా ఇంధనాన్ని పొదుపు చేయగల పరికరాలను కూడా మార్కెట్లలోకి ప్రవేశపెడుతున్నారు. కార్లు డీజిల్ కార్లలో కూడా మార్పులు చేస్తున్నారు. స్వదేశీ మార్కెట్లో కూడా ఇవి మరింత ఆదరణ పొందగలుగుతున్నాయి. (గ్లోబల్)

★ గుండెకు గడియారం

గుండెజబ్బులుఎవ్వనివారికీవ్యాధి తగ్గినా భయం తగ్గదు. అటువంటి వారికోసం పశ్చిమ జర్మనీ డాక్టర్లు ఒక గుండె గడియారాన్ని తయారు చేశారు. గుండె పని చేసే తీరును అది వేడా హెచ్చరికల ద్వారా తెలుపుతుంది దీనిని ధరించటం కూడా తేలిక. ఇందులోరెండుచిన్న 'కాయిల్స్' ఉంటాయి. ఒక్కొక్క దాని బరువు [illegible] గ్రాములు. ఈ రెండిటిని అంగుళం [illegible] చొప్పున ఛాతీకి నలువైపుల అమర్చుకుంటారు. ఒకదానిని [illegible] అతికిస్తారు. దీనినిమెజ [illegible] ప్లేసర్ అని అంటారు. ఇది [illegible] తీసుకున్న తిరుగుకెంద [illegible] చేస్తుంది. రెండవది ఒక [illegible] కంప్యూటరు. ఈ పరికరాలను [illegible] చూపుతుంది. కొద్ది [illegible] లోగులు గుండెపరి స్థితిని అర్థం చేసుకోవచ్చు. గుండె జబ్బులు రాగల అవకాశాలను తెలుపుతూ తీసుకోవలసిన పందు మోతాదును కూడా ఇది వివరంగా తెలియచేస్తుంది. (గ్లోబల్)

★ ధనుర్మాసంలో తిరుప్పావై

మార్గశిరవెల అనగా డిసెంబరు 17 నుంచి జనవరి 14 వరకూ తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామివారికి నిత్యం వేకువనే సుప్రభాత పారాయణంతో మేల్కొలుపు జరుగుతుందని, తి. తి. దేవస్థానం వారొక పత్రికా ప్రకటనలో బుధవారంనాడు తెలియజేశారు.

★ వందలాది మేకలు కోళ్ల బలి నివారణ

జంతువులపట్ల హింసను నిరోధించే లక్ష్యంగల సంఘం (ఎస్. పి. సి. ఎ.—సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు ఎనిమల్స్) అదనంగా చురుకుగా వ్యవహరించటంలో భాగంగా, ఒక గ్రామ దేవతకు బలి ఇవ్వబడేందుకు సమీపత్రం చేయబడిన సుమారు 200 మేకలు, అదే సంఖ్యలో కోళ్లు రక్షించబడినట్లు తంజావూరు జిల్లా కలెక్టరు శ్రీ మెయి కందదేవన్ తెలియజేస్తున్నారు.

బహాకంపంలో 1100 మందిమృతి

బ్రహ్మీన్, డిసెంబరు 14:

ఉత్తర ఎమెన్‌లో సోమవారంనాడు భీకరభూకంపం సంభవించి 1082 మంది బలక్కబల్లాగానే మరణించారు. 3000 మంది పైగాగాయపడ్డారు. 136 గ్రామాలు పూర్తిగా ధ్వంసమయాయి. దేశరాజధాని 'సానా'కు 100 కి. మీ. అగ్నేయంగా ఆదెన్‌జిల్లాలో ఈ భూకంపం సంభవించింది. [illegible] వెలువడ్డ సమాచారం [illegible] కంపించిందని రేడియో టెలివిజన్ కేంద్రాలు వెల్లడించాయి.

ధాయర్ పట్టణంలో రజస్థ కొద్దీ ఇండ్లు కూలిపోయాయి. పొన్నిగ్రామాలు పూర్తిగా నేలమట్టం అయిపోయాయి. సంక్షేమమంత్రి అత్యవసర సమావేశాన్ని దేశాధ్యక్షులు శ్రీ అలీఅబ్దుల్లాసాలె ఏర్పాటు చేశారు. సైన్యం, విమానబలం సిద్ధంగా వుండాలని ఉత్తర్వు చేశారు.

అనంవర్గం తెలుగుదేశంలో చేరిక

హైదరాబాద్, డిసెంబరు 14:

నెల్లూరుజిల్లాకుచెందిన మాజీమంత్రి శ్రీ అనం వెంకటరెడ్డి, ఆయన కుమారుడు నెల్లూరుజిల్లా హార్టికల్చర్ సహకార సొసైటీ అధ్యక్షుడు శ్రీ రామనారాయణరెడ్డి "తెలుగుదేశం" పార్టీలో చేరినట్లు ప్రకటించారు.

గుంటూరుజిల్లా గురజాలకు చెందిన పార్టీయేతర ఇం. కాం. శాసనసభ్యుడు శ్రీ టి. మల్లికార్జునరావు కూడా తెలుగుదేశంలో చేరినట్లు మహారాష్ట్ర శాసన సభ్యులను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. క్రమశిక్షణ విషయంలో రాజీ వుండబోదని అసంతృప్తి కాంగ్రెస్ వాదులను పార్టీ నాయకత్వం హెచ్చరించింది.

నాగపూరులో పార్టీ శాసనసభ్యుల సమావేశంలో తనను అసహ్యంగా మాట్లాడి అవమానించిన అరుగుడు పార్టీ శాసన సభ్యులను మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భోస్లే పార్టీమండి సస్పెండు చేయడాన్ని పార్టీ కేంద్ర నాయకత్వం సమర్థించింది.

మహారాష్ట్రలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ సంతృప్తివాదుల కార్యకలాపాలు పార్టీ ప్రతిష్టకు తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయని శ్రీ మూపనార్ విరుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెస్ (ఐ) కి ఎం. పి. రాజీనామా

హైదరాబాద్, డిసెంబర్ 14:

నల్గొండజిల్లా, మిర్యాలగూడా నుంచి లోక్‌సభకు ఎన్నికైన కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ జి. ఎస్. రెడ్డి పార్టీకి రాజీనామా చేశారు.

తాను పార్లమెంటరీ నియోజక స్థానం పరిధిలోని కోదాడ, మిర్యాలగూడా అసెంబ్లీ సీట్లకు పార్టీ అభ్యర్థుల సీట్లను సిఫార్సు చేయదలిచామని, అందుకు పార్టీ నాయకత్వం ఇందుకు ఇష్టపడలేదని, అందువల్ల తాను రాజీనామా చేస్తున్నానని అయన ఒక ప్రకటనలో తెలిపారు.

సర్జికల్, నూర్యాపేట స్థానాలకు ఎవరో బయటివారిని అభ్యర్థులుగా నిలుపుతారని కూడా శ్రీ రెడ్డి అన్నారు.

జనవరి 5 సెలవు ప్రకటన

హైదరాబాద్, డిసెంబరు 14:

అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ 6 తేదీ జనవరి 5 న సాధారణ సెలవు దినంగా రాష్ట్ర పరిపాలనా విభాగం ప్రకటించింది. అరోజు పరిపాలనా కార్యాలయాన్నిటికీ కూడా సెలవువుంటి

బొత్తిగా రాజకీయాల్లో అనుభవం లేని వాడికి పార్టీ సీటు వచ్చింది. 'నడమంత్రపు సీటు' అంటే ఇదే!

సంజయ్ గాంధి 36 వ జయంతి సందర్భంగా రాష్ట్ర రాజధానిలోని గాంధి భవన్‌లో జరిగిన సభలో ప్రసంగిస్తున్న శ్రీ సీతారాం కేసరి. వి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ వెంకటస్వామి, గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ వి. హనుమంతరావును కూడా చూడవచ్చు.

కాంగ్రెస్(ఐ) హైకమాండ్ హెచ్చరిక

న్యూఢిల్లి, డిసంబర్ 14

పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడి నందుకు కాంగ్రెస్ (ఐ) కేంద్ర నాయకత్వం అరుగుడు మహారాష్ట్ర శాసన సభ్యులను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. క్రమశిక్షణ విషయంలో రాజీ వుండబోదని అసంతృప్తి కాంగ్రెస్ వాదులను పార్టీ నాయకత్వం హెచ్చరించింది.

నాగపూరులో పార్టీ శాసనసభ్యుల సమావేశంలో తనను అసహ్యంగా మాట్లాడి అవమానించిన అరుగుడు పార్టీ శాసన సభ్యులను మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ భోస్లే పార్టీమండి సస్పెండు చేయడాన్ని పార్టీ కేంద్ర నాయకత్వం సమర్థించింది.

మహారాష్ట్రలోనూ, ఇతర రాష్ట్రాలలోనూ సంతృప్తివాదుల కార్యకలాపాలు పార్టీ ప్రతిష్టకు తీవ్రంగా దెబ్బ తీస్తున్నాయని శ్రీ మూపనార్ విరుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

'ఇం.కాం. తిరుగుబాటుదార్లు తగ్గుతారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసంబర్ 14:

కాంగ్రెస్ (ఐ) అధికార అభ్యర్థులలో పాటు రంగంలోవున్న కాంగ్రెస్ (ఐ) పార్టీకి చెందిన ఇతర అభ్యర్థులంతా రేపటికి తమనామినేషన్లు ఉపసంహరించుకోగలరని ఏ.ఐ.సి.సి. (ఐ) ఎన్నికల పరిశీలకుడిగా వచ్చిన కేంద్ర మంత్రి శ్రీ సీతారాం కేసరి చెప్పారు. తాను చాలామందితో మాట్లాడామని వారంతా ఉపసంహరించుకోడానికి సంసిద్ధతను వ్యక్తం చేశారని శ్రీ కేసరి అన్నారు.

పీసీసీ అధ్యక్షుడు తిరుగుబాటు అభ్యర్థులంటున్నారని అడగగా, అలా అనడం సమంజసంకాదని, రేపు కూడా తమనామినేషన్లు ఉపసంహరించుకొని వారిని మన్నించమే తిరుగుబాటుదారులుగా వ్యవహరించాలని శ్రీ కేసరి అన్నారు.

ఈఎన్నికలు ముగిసేవరకు దాదాపుగా ఇక్కడే వుంటామని, అన్ని జిల్లాలూ సందర్శిస్తామని శ్రీ కేసరి చెప్పారు.

మరో పరిశీలకుడు శ్రీ ఎస్. డి. తివారి కూడా రెండు మూడు రోజుల్లో వస్తున్నారు.

ఇదివుండగా టిక్కెట్లు నిరాకరించబడినరాష్ట్రమంత్రి శ్రీ అమర్‌సింగ్‌తిలావత్ కుమార్తె టిక్కెట్టు లభించకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శ్రీ తిలావత్ ప్రస్తుతం ఢిల్లీలో వున్నారు. ఆయన అత్యుత్సాహి శ్రీమతి గాంధీని, శ్రీ రాజీవ్ గాంధీని కలుసుకున్నట్లు తెలుస్తోంది.

గాంధీ భవన్‌లో మంగళవారం నాడు సంజయ్ గాంధీ 36 వ జయంతి జరిగింది.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ (ఐ) ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీ సీతారాం కేసరి పాల్గొంటూ పార్టీని పటిష్టం చేయడానికి యువజనులంతా కృషి చేయాలన్నారు. సంజయ్ గాంధీ కన్న కలలు సాకారమవ్వడానికి యువజనులు విస్తృత స్థాయిలో పనిచేయాలి.

బొకంపంలో 1100 మందిమృతి

బ్రహ్మీన్, డిసంబరు 14:

ఉత్తర ఎమెన్‌లో సోమవారంనాడు భీకరభూకంపం సంభవించి 1082 మంది బలక్కబల్లాగానే మరణించారు. 3000 మంది పైగాగాయపడ్డారు. 136 గ్రామాలు పూర్తిగా ధ్వంసమయాయి. దేశరాజధాని 'సానా'కు 100 కి. మీ. అగ్నేయంగా ఆదెన్‌జిల్లాలో ఈ భూకంపం సంభవించింది. [illegible] వెలువడ్డ సమాచారం [illegible] కంపించిందని రేడియో టెలివిజన్ కేంద్రాలు వెల్లడించాయి.

ధాయర్ పట్టణంలో రజస్థ కొద్దీ ఇండ్లు కూలిపోయాయి. పొన్నిగ్రామాలు పూర్తిగా నేలమట్టం అయిపోయాయి. సంక్షేమమంత్రి అత్యవసర సమావేశాన్ని దేశాధ్యక్షులు శ్రీ అలీఅబ్దుల్లాసాలె ఏర్పాటు చేశారు. సైన్యం, విమానబలం సిద్ధంగా వుండాలని ఉత్తర్వు చేశారు.



'తెలుగు దేశం' ఒక్కటే ప్రత్యామ్నాయం

హైదరాబాద్, డిసెంబరు 14:

తెలుగు జాతి మహోజ్వల భవిష్యత్తు కోసం, తెలుగు గడ్డ సర్వతోముఖ వికాసం కోసం, "తెలుగుదేశం" జరుపబడుతున్న కృషికి ఆర్థిక సహాయం అందచేయాలని "తెలుగుదేశం" అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు విజ్ఞప్తి చేశారు.

ఆయన ఒక ప్రకటనలో ఇలా పేర్కొన్నారు:

తెలుగుదేశం పక్షాన, నా పక్షాన ప్రకటిస్తున్న ఆశా అదరాభిమానాలూ, ఆప్యాయతలూ, పల్కుబడికి నేనెంతో కృతజ్ఞుడ్ని. ఇంత తక్కువ వ్యవధిలో తెలుగుదేశం ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగి, కాంగ్రెస్ (ఐ) దుష్పరిపాలనను పాలిట్టగట్టడానికి చేయవలసిందంతా చేస్తామని, పైరవ్యానికి అది ప్రతీకం, పర్యవసానం కావటంవల్ల మాత్రమే సాధ్యమయింది. ఎవరు ఏమంటే ప్రచారంచేసినా, ఎన్ని చాకచాయ నిందారోపణలు చేసినా తెలుగువారు ఇందిరా కాంగ్రెసుకు తీరయిన ప్రత్యామ్నాయ పక్షం "తెలుగుదేశం" ఒక్కటే నమ్మటం నిర్వివాదం. అస్తవ్యస్తమయిన ఆంధ్రప్రదేశ్‌ను, దాన్తులా ఎన్నార్లల్లో కొన్ని సీట్లు సంపాదించుకునేందుకు రకరకాలుగా పాకులాడుతున్న ప్రత్యామ్నాయ శక్తివాదు, సుస్థిర ప్రజాస్వామ్య పాలన నెలకొల్పలేవు.

కొండంత ప్రజాబలం "తెలుగుదేశం"కు వుంది. కాని, కాంగ్రెస్ (ఐ) తో పోలిస్తే దాని ఆర్థిక పరిస్థితి చాలా బలహీనంగా వుంది. అధికారాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేసి, అనేక సంభోగాల ద్వారా ఇం. కాం. అనంతమయిన ధనరాసులు పోగుచేయగలుగుతుంది. అందుచేత ఎన్నికల నియమ నిబంధనలను గారికి పదిలపెట్టి కోట్లధనాన్ని వెదజల్లి ఓటర్లను ఆకర్షిస్తుంది.

అవినీతికి, అక్రమాలకూ ఆలవాలమయిన కాంగ్రెస్ (ఐ) దుష్పరిపాలనను అంతం చేసి, సత్పరిపాలనకు నాంది పలకాలంటే "తెలుగుదేశం" ఎన్నికల నిధికి అన్ని వర్గాల వర్గాల ప్రజలు ఉదారంగా విరాళాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగుజాతి ఆత్మగౌరవ పునరుద్ధరణకూ, సత్వర సర్వతోముఖ అభివృద్ధికూ సాగుతున్న మహోన్నత యజ్ఞంలో మీరంతా భాగస్వాములు కావాలి. తెలుగుదేశం అభ్యర్థులకు ఓటర్లతోపాటు ఆర్థిక సహాయంకూడా ఇచ్చి మీ అభిమాన పార్టీ అఖండ విజయానికి రోడ్డుపడతారని ఆశిస్తున్నాను. మంచి లక్ష్యం, మహోదాత్తం కోసం తెలుగు జాతి ఎవరేని త్యాగాలు చేస్తారని నాకు తెలుసు.

మీ విరాళాలను నేరుగా హైదరాబాద్‌లోని కేంద్ర కార్యాలయానికి గాని, మీ నియోజక వర్గంలోని తెలుగుదేశం ఎన్నికల ఆఫీసులో దాన్నయినా గాని చెల్లించాలని కోరుతున్నాను.

మళ్ళీ నాలుగు సీట్లకు ఇం.కాం. అభ్యర్థులు మార్పు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 14:

నాయిన శాసనసభ నియోజకవర్గాలకు కాంగ్రెస్ (ఐ) అభ్యర్థులను మార్పు చేసినట్లు ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ టి. వెంకటస్వామి మంగళవారం నాయంత్రం ఇక్కడ విలేకరుల గోష్ఠిలో తెలియజేశారు.

కరీంనగర్ జిల్లా సిరిసిల్లా నియోజక వర్గానికి మాజీ మంత్రి శ్రీ టి. రామారావు స్థానే శ్రీ అల్. మాదారావును ఇం. కాం. అభ్యర్థిగా ఎంపిక చేశారు. శ్రీ మాదారావు సిరిసిల్లగార, కరీంనగర్ నియోజకవర్గానికి లభిస్తే చేయవలసిందిగా కోరారు. అయితే అక్కడ అందుకు అవకాశం లేకుండా పోయింది.

మెదక్‌జిల్లా సంగారెడ్డి నియోజకవర్గానికి శ్రీ నరసింహారెడ్డి స్థానే శ్రీ పి. వీరారెడ్డి ఇం. కాం. అభ్యర్థిగా ఎంపిక చేశారు.

ప్రకాశం జిల్లా మార్కాపురం స్థానానికి శ్రీ మస్తాన్‌వలీ స్థానే శ్రీ టి. పుల్లారెడ్డి కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిగా నిర్ణయించారు.

ఒంగోలు స్థానానికి డాక్టర్ ఎం. అంజయ్య స్థానే శ్రీ టి. సుబ్బారెడ్డి ఇం. కాం. అభ్యర్థిగా నిర్ణయించారు.

ఎస్.సి.) శ్రీ రాజారాం కృష్ణమూర్తి రాజు (ఎం. ఎల్. సి.) శ్రీ ఎడుగంటి దాస్టారెడ్డి (ఎం. ఎల్. సి.) గార్లను ఇందిరా కాంగ్రెస్‌లో చేర్చుకున్నట్లు పి. సి. సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ వెంకట స్వామి ప్రకటించారు. వీరు ముగ్గురినీ గురించి మహత్తరంగా ఉత్తర్వులు రద్దు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) కార్యదర్శి శ్రీ రాజేంద్ర ప్రసాద్ నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజక వర్గంలో దాఖలు చేసిన నామినేషన్ ఉపసంహరించుకుంటున్నట్లు తెలియజేశారు.

కాంగ్రెస్ (ఐ) టికెట్టు లభించక [illegible]

అభ్యర్థులు వాటిని రేపటిలోగా ఉపసంహరించుకొని, శ్రీమతి ఇందిరా గాంధి నాయకత్వాన్ని శక్తి వంతం చేయవలసిందిగా శ్రీ వెంకట స్వామి విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసేవారు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందని అయన హెచ్చరించారు.

బుధవారంనుండి మూడు రోజుల పాటు ఎన్నికల ప్రచారం చేస్తున్న పరిధాని ప్రధాని ఇందిరాగాంధికి రాష్ట్ర పర్యటన ఘనంగా స్వాగతం ఇవ్వాలని శ్రీ వెంకటస్వామి మరో ప్రకటనలో

జగపతిరావు ప్రభృతులు కాంగ్రెస్‌లో ప్రవేశం

శ్రీయుతులు వి. జగపతిరావు (ఇం.

ఆహ్వానము

మన ప్రియతమ నాయకురాలు

శ్రీమతి ఇందిరా గాంధి

ఎన్నికల ప్రచారానికై

రాష్ట్ర పర్యటన కార్యక్రమము

మన ముఖ్యమంత్రి శ్రీ కె. విజయభాస్కరరెడ్డి అధ్యక్షత వహించెదరు.
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్షులు శ్రీ జి. వెంకటస్వామి పాల్గొనెదరు.

తేది		స్థలము	బహిరంగ సభ సమయం
15-12-1982 బుధవారం	*	ఆదిలాబాదు	ఉదయం గం. 9-45
	*	ఉట్నూరు	ఉదయం గం. 10-30
	*	నిర్మల్	మధ్యాహ్నం గం. 11-15
	*	లక్సెట్టిపేట	మధ్యాహ్నం గం. 11-55
	*	[illegible]మాబాదు	మధ్యాహ్నం గం. 12-45
	*	[illegible]ద్నూరు	సాయంత్రం గం. 2-15
	*	[illegible] రెడ్డి	సాయంత్రం గం. 3-00
	*	[illegible]మారెడ్డి	సాయంత్రం గం. 3-45
	*	రామాయంపేట	సాయంత్రం గం. 4-35
	*	మెదక్	సాయంత్రం గం. 5-20
	*	దుబ్బాక	సాయంత్రం గం. 6-30
	*	సంగారెడ్డి	సాయంత్రం గం. 7-20
	*	నర్సాపూరు	సాయంత్రం గం. 8-35
16-12-1982 గురువారం	*	ఆమలాపురం	ఉదయం గం. 7-10
	*	పెద్దాపురం	ఉదయం గం. 7-55
	*	కాకినాడ	ఉదయం గం. 8-35
	*	రాజమండ్రి గూడెం	ఉదయం గం. 9-35
	*	భీమవరం	ఉదయం గం. 10-15
	*	ఏలూరు	ఉదయం గం. 11-00
	*	నర్సరావుపేట	మధ్యాహ్నం గం. 1-00
	*	బాపట్ల	మధ్యాహ్నం గం. 1-45
	*	పర్చూరు	మధ్యాహ్నం గం. 2-35
	*	నిడాంపట్నం	మధ్యాహ్నం గం. 3-35
	*	చీరాల	సాయంత్రం గం. 4-05
	*	నెల్లూరు	సాయంత్రం గం. 5-05
	*	తెనాలి	సాయంత్రం గం. 5-35
	*	దుగ్గిరాల	సాయంత్రం గం. 6-20
	*	మంగళగిరి	సాయంత్రం గం. 6-50
	*	పెద్ద కాకాని	సాయంత్రం గం. 7-20
	*	గుంటూరు	సాయంత్రం గం. 7-45

సోదర సోదరీమణులు అత్యధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయ ప్రార్థన.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఐ)

IBEA.COM

ఆపరేటర్లు శిక్షణ

మంచి ఉద్యోగావకాశాలున్న టెలిగ్రాఫ్ వర్కర్స్, టెలిఫోన్ ఆపరేటర్స్, టైప్‌రైటర్ ఆపరేటర్స్ కోర్సులకు రాజమండ్రి, టైజాగ్ కొత్తపేట స్టేట్లలో వెంటనే చేరండి. ఫీదరాలకు రూ. 1.50 పంపించండి.
I. T. Technology [Recognised]
Near Saraswathi Jn, Vizag20

ఏజెంట్లు కావలెను

కార్పెట్లు, బెడ్‌షీట్లు మరియు టవుల్సుకు ఆర్డర్లు బుక్ చేయుటకు, ఏజెంట్లు, పార్ట్‌టైమ్ సీకర్స్, రిటైరైన మరియు విరుద్యోగులైనవారు కావాలి. ఉచిత పాంఫిల్స్, మంచి కమిషన్, పక్కని చోనుకు. దరకాస్తు చేయండి.
The Eastern Carpet Works
Post Box No.25, Bhavani 638301

ఉప్రగహ దూరదర్శన్ కేంద్రం

సోమాజీగూడా, హైదరాబాదు

అంబాసిడర్ మోటారు కారు అమ్మకం

అందాసిడరు మోటారు కారు అమ్మకమునకుగాను సీలు వేసిన టెండర్లు తేది 29-12-1982 నాటివరకు డైరెక్టరు, ఉపగ్రహ దూరదర్శన్ కేంద్రం, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాదు వారిచే అందుకోవబడి, అదే రోజున మ. 3 గం. లకు పాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. ఈ అమ్మకము "ఉన్నది ఉన్నట్లే ఉన్న విధంగానే" అను పద్ధతిపై జరుగును. ఆసక్తి గల టెండరువారులు కేంద్రం (స్టూడియో భవనం) యొక్క ఆవరణలో ఏ పని దినమునైనా పని వేళలో ఉ. 11 గం. మరియు మ. 3 గం. మధ్య వాహనమును తనిఖీ చేసుకొనవచ్చును. ధరావత్తు క్రింద రూ. 500 లను డైరెక్టర్, ఉపగ్రహ దూరదర్శన్ కేంద్రం, హైదరాబాదు పేర్న పొందిన డిమాండు డ్రాఫ్టును జతపర్చి పంపవలెను. ఇది టెండరు అంగీకరించిన పక్షంలో తిరిగి ఇవ్వబడును. విజయం పొందిన టెండరుదారుడు పూర్తి మొత్తమును ఒక వారంలోగా నగదుగా చెల్లించి వాహనమును ఆ ఆవరణంలో నుండి తీసికొని పోవలెను. ఏ కారణం చూపకుండా హెచ్చు టెండరు లేదా నిర్దేశించిన యితర టెండరును తిరస్కరించు అధికారము రిజర్వు చేసుకోబడింది. పూర్తి వివరాలను స్వయంగాగాని లేదా స్వంత కవరునామా గల కవరు పంపి గాని డైరెక్టర్, ఉపగ్రహ దూరదర్శన్ కేంద్రం, సోమాజిగూడా హైదరాబాదు-500482 నుండి పొందవచ్చును. davp 692(44)82

భారత తంతి తపాలా శాఖ

టెండర్ల పిలుపు ప్రకటన

ఈ క్రింది పనులు చేయుటకై ఏ & టి, సివిల్ విభాగంనకు చెందిన అనామతి మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి మరియు సి పి డబ్ల్యు డి / రాష్ట్ర పి డబ్ల్యు డి / ఎం ఇ ఎస్, మరియు రైల్వేలో తగిన జాబితాలో నుండి గల రిజిస్టర్డ్ కాలంలో కనీసం 10 లక్షల రూపాయలు విలువగల ఆర్‌సి‌సి (ప్రీస్ట్రస్డ్ స్ట్రక్చర్ భవనము యొక్క పనులు చేసినట్లు అనుభవమున్న కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన అయిటం రేటు టెండర్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పి & టి, సివిల్ డివిజన్ నం. I, 3-4-847, బర్కత్‌పురా: హైదరాబాదు-27 (ఆంధ్రప్రదేశ్) వారిచే 29-12-1982 తేదీనాడు మ. 3-00 గంటల వరకు కోరబడుచున్నవి.

వరుస నెం.	పనిపేరు	టెండరుకై పంచబడిన అంచనా విలువ	ధరావతు సొమ్ము	టెండరు పారం వెల (తిరిగి ఇవ్వబడదు)	టెండర్ల తెరచుతేది
1	2	3	4	5	6
1)	కరీంనగర్ వద్ద పోస్టాఫీసు భవనము (మెట్టటి అంతస్తు) నిలువుగా పొడిగించి, లోపలి మరియు వెలుపలి సర్వీసులతో పనో నిర్మించుట.	రూ. 2,45,353	రూ. 6135	రూ. 41-60	29-12-82

2. టెండరు పారములు జారీకై చివరిరోజులు పంపునపుడు ఆయా డిపార్టుమెంటులలో తాము నిర్వహించిన పనులకు తాము సర్టిఫికెట్లు / టెస్టిమోనియల్సును, పనుల జాబితాను కాంట్రాక్టరు దాఖలు పరచవలెను. టెండర్లు అదే రోజు మధ్యాహ్నం 3-30 గంటలకు తెరువబడును. ధరావత్తు సొమ్మును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గ్యారంటీ ఇవ్వబడిన ఏదేని షెడ్యూల్డు బ్యాంకులో డిపాజిట్ చేసి, డిమాండు డ్రాఫ్టు లేదా డిపాజిట్ యిచ్ కాల్ రసీదును టెండరుతో పంపవలెను. షరతులు మరియు టెండరు పారములకు వ్రస్తుతపు ఆదాయపు పన్ను సర్టిఫికేట్సు మరియు జాబితాలో వున్నట్లు తెలుపు నిదర్శన పత్రమును దాఖలు పరచి పెట్టు ఖర్చుంటికి ధరను చెల్లించి, ఈ ఆఫీసు నుండి అన్ని పని రోజులలోను తేది 27-12-82 వరకు పొందవచ్చును. ధరావతు సొమ్మును టెండరు పెట్టుటకు ముందే విడిగా సీల్డ్ కవరులో దాఖలు పరచ లేదు. దీని టెండరు గల కవరులో దాఖలుపరచ కూడదు. పైన తెలిపిన విధము ధరావతు సొమ్మును జమ కట్టని కాంట్రాక్టర్ల టెండర్లు తిరస్కరింపబడును.

సి. అండ్ టి. సివిల్ డివిజన్, విజయవాడ

టెండరు ప్రకటన

ఈ దిగువ తెలియపర్చిన పనికిగాను పి.అండ్.టి సివిల్ విభాగములో గుర్తింపబడిన, అర్హతగల కంట్రాక్టర్ల నుండి మరియు సిపిడబ్ల్యుడి, రాష్ట్ర పిడబ్ల్యుడి, ఎంయిఎస్ మరియు రైల్వేస్‌నందు తగినతరగతులలో రిజిస్టరైయుండి గడచిన ఐదుసంవత్సరములలో కనీసం రు 5 లక్షల విలువకు తగ్గని రెండు భవన నిర్మాణ పనులను (ఆర్‌సిసి ప్రీస్ట్రెస్డ్ స్ట్రక్చర్)సంతృప్తికరంగా పూర్తిచేసినకంట్రాక్టర్లనుండి సీలువేసిన ఐటం రేటు టెండర్లను భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పి.అండ్.టి సివిల్‌డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ—520010 వారు 5—1—83వతేది సా. 3—00గంటలవరకు ఆహ్వానిస్తున్నారు.

వ. నెం.	పనిపేరు	టెండరు అంచనా విలువ	ధరావతు	టెండరు పారం వెల (వాపసురాదు)	కాల పరిమితి
1.	నిడుదవోలు వద్ద తపాలా కార్యాలయ భవనము మరియు ఎస్.టి.ఎం. క్వార్టర్ల నిర్మాణము. (ఇంటర్నల్ అండ్ ఎక్స్‌టర్నల్ సర్వీసులు కాంపౌండు వాలు మొదలైనవి పూర్తిగా)	రూ 401187	రూ 10000	రూ. 31.20	12 నెలలు

టెండర్లను అదేరోజు సా. 3—30 గంటలకు తెరువబడును.

టెండరు పారములు, తదితర నిబంధనలను, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, పి.అండ్.టి. సివిల్‌డివిజన్, వెంకటేశ్వరపురం, విజయవాడ—520010 వారి ఆఫీసునుండి అన్నిపని దినములలోను ఉ.11—00గంటలనుండి సా. 4గంటలలోపు సీల్చుటాక్సుతో చేర్చి 31—20 వంతున ఒక్కొక్క సెట్టుకు చెల్లించి 3—1—83 వరకు పొందవచ్చును. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్‌ను, రిజిస్ట్రేషన్ తాలూకు రుజువులను, అనుభవము నూచించు సర్టిఫికేటును ఈసందర్భములో దాఖలు పర్చవలెను.

ధరావతు మొత్తమును, రిజర్వుబ్యాంకు గ్యారంటీ గలిగిన ఏదేని యొక షెడ్యూలు బ్యాంకులో జమచేసి, డిమాండ్‌డ్రాఫ్టు నుగాని, కాల్ రశీదును గాని, అకౌంట్స్ ఆఫీసరు, పిఅండ్‌టి సివిల్ డివిజన్, విజయవాడ వారి పేర్న డ్రా చేయవలెను. ధరావతును టెండరు పెట్టుటకు ముందుగామరియొక సీల్డు కవరులో వుంచి, దానిని టెండరువుంచిన కవరుకు జతపర్చవలెను.

పై తెలిసిన విధంగా ధరావతు తెల్పనిదని టెండర్లు నిరాకరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,
పి. అండ్. టి. సివిల్‌డివిజన్, విజయవాడ

అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 30 వ వర్ధంతి

కార్యక్రమాలు - డిసెంబరు 15-16, 1982

15-12-1982

ఉదయం 8-00 గంటలకు: అమరజీవి పొట్టి శ్రీరాములు గారి విగ్రహావిష్కరణ, హెూటల్ సరోవర్ వద్దగల.

శ్రీ కె. విజయభాస్కర్ రెడ్డి, ముఖ్యమంత్రి గారిచే.

ఉదయం 11-00 గంటల నుండి 1-00 గంట వరకు: జూబిలీ హాలులో.

★ "ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధిక్రమం" అన్న విషయంపై సదస్సు.

ముఖ్యోపన్యాసం: ప్రొఫెసర్ వి. యం. ఖుస్రో, సభ్యుడు, ప్రణాళికా సంఘం, ఢిల్లీ.

అధ్యక్షుడు: ప్రొ. జి. రామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు: ఓపెన్ యూనివర్శిటీ, అధ్యక్షుడు: ప్రకాశం అభివృద్ధి అధ్యయన సంస్థ.

స్వాగతం: శ్రీ కె. రోశయ్య, హెూం మంత్రి.
అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు వర్ధంతిఆహ్వాన సంఘం

ముఖ్య అతిథి: శ్రీ టి. అంజయ్య, మాజీ ముఖ్యమంత్రి.

గోష్ఠి వివరణ: శ్రీ యం. వి. కృష్ణారావు, సహకార మంత్రి, అధ్యక్షుడు, సెమినార్ కమిటీ.

వక్తలు: శ్రీ ఉప్పులూరి మల్లికార్జున శర్మ.
శ్రీ కొత్తూరు సీతయ్య గుప్త, అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు స్మారక సమితి.

మధ్యాహ్నం 2-00 నుండి సాయంత్రం 6 గం. వరకు

★ వంపాయల్‌రావ్ సంస్థలు, గ్రామీణ అభివృద్ధి: స్వచ్ఛంధ సంస్థల పాత్ర.

ముఖ్య అతిథి శ్రీ డి. మునుస్వామి, వంపాయల్‌రావ్ శాఖా మంత్రి
అధ్యక్షుడు: ప్రొ. జి. సి. మూర్తయ్య, డైరెక్టర్, ఎస్.బి.ఆర్.ఐ.

16-12-1982

ఉదయం 9-30 నుండి మ. 1-00 గం. వరకు.

★ ఓపెన్ యూనివర్శిటీపై సదస్సు.

అధ్యక్షుడు: శ్రీ యం. వి. రాజశేఖర్, మాజీ ఉపాధ్యక్షుడు, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నోలాజికల్ యూనివర్శిటి

మధ్యాహ్నం 2-00 నుండి సాయంత్రం 4-00 గం. వరకు

★ పబ్లిక్ సెక్టార్: గ్రామ ప్రాంతం.

అధ్యక్షుడు: ప్రొ. ఆర్. రాధాకృష్ణన్, హైదరాబాద్ యూనివర్శిటి, ఆర్థిక శాస్త్రాధ్యక్షుడు.

సాయంత్రం 4-30 నుండి 5-30 గం. వరకు: ముగింపు సభ

★ ★ ★

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధాల శాఖవారిచే

"ప్రగతి పథంలో ఆంధ్రప్రదేశ్"పై ప్రదర్శన

జూబిలీ హాలులో .... డిసెంబరు 15 - 16 తేదీలలో

★ ★ ★

సాంస్కృతిక కార్యక్రమం

తేది 15-12-1982 సా॥ 6-30 గంటలకు రవీంద్ర భారతిలో

ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక వ్యవహారాల శాఖ, ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడెమీ వారి సంయుక్త ఆధ్వర్యంలో

కళాప్రీయ, హైదరాబాదు వారిచే 'ఇదేమిటి?' (నాటకం)

రచన: భమిడిపాటి రాధాకృష్ణ.

DIPR No. 2347/Advt/C2/82

"భారతి" చదవండి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29 Editor: S. Radha Krishna. Phones: 36992, 35847

గాంధీజీ గుణగణాలను పుణికి పుచ్చుకున్న పొట్టి శ్రీరాములు

"శ్రీ పొట్టి శ్రీరాములుగారు మిత భాషి, పొదుపరి. వక్తృత్వపద్ధతులు చేయక ధనమును సద్వినియోగము చేయుటయందునిపుణులు. గాంధిస్మారక నిధిద్వారా ఆయనకు గౌరవవేతనము లభించెడిది. గాంధి సేవాసంస్థలకువెళ్లి అవటి కార్యక్రమములు పరిశీలించుట సంచాలకుడుగా ఆయన విధి. ప్రయాణపు ఖర్చులకు సరిపడు ధనమును మాత్రమే తమ గౌరవవేతనమునుండి గైకొని మిగులు పైకమును స్మారక నిధికి విరాళముగా పంపుచుండెడివారు. అప్పుడు అయన వేతనము రు. 150 మాత్రమే. ఆయన పొదుపరితనమును ప్రత్యక్షముగా గాంచినపుడు స్మారకనిధి వారికి గాంధీజీ అదర్శములు స్మృతి పథమందు మెదలెడివి."

శ్రీరాములుగారు 1924 లో ఇంజనీరింగు, ప్లంబింగ్ విద్యందు పట్ట భద్రులై, మద్రాసునగరమందు రు 60 నెలసరివేతనముమీద ఉద్యోగము చేయ నారంభించారు. నాలుగుసంవత్సరాలలో బి. ఇ. పి. లైన్యేలో అసిస్టెంటు ప్లంబర్ ఉద్యోగం రావడంతో బొంబాయివెళ్ల వలసి వచ్చింది. శ్రీరాములుగారికి సీతమ్మలో వివాహం జరిగింది. వారికి పుత్రుడుదయించాడుగాని అయిదవ రోజునే కన్నుమూశాడు.

గర్భశోకంలో ఆ దంపతులు రోగగ్రస్తులై అరు నెలల తర్వాత మరణించెను. మరి కొద్దికాలంలో ఆయన తల్లి శ్రీమతి మహాలక్ష్మమ్మ కాలధర్మం చెందారు. అంత శ్రీరాములుగారు విరక్తి చెంది, ఉద్యోగానికి రాజీనామా చేసి, మేనల్లుడు శ్రీ ఎస్. గుప్తారాలని సబర్మతి ఆశ్రమం చేరారు. ఆశ్రమ వాసులకు కేటాయించబడిన నెలసరి భత్యాన్ని పొదుపుగా వాడుకొని, మిగిలిన దాన్ని ఆశ్రమానికే సమర్పించే వారు. ఈ కఠోర దీక్షను, ఆ దర్శాన్ని గాంచి గాంధీగారు సైతం ఎంతయో ఆనందము. ఆశ్చర్యమూ చెందేవారు.

శ్రీరాములు గారు గాంధీజీ ఆదేశంతో నెల్లూరులో హరిజనుల దేవాలయ ప్రవేశానికై నిరాహారదీక్ష పూనడం, ఆంధ్ర రాష్ట్రం సాధనకు ఆమరణ నిరాహార దీక్షకు అయన పూనుకొనడం, దీని తెలవెడుక గాథలన్నీ "ఆంధ్రజ్యోతి-అమరజీవి" గ్రంథంలో శ్రీరాములు గారి సన్నిహితులు శ్రీ చిప్పకూర్యనారాయణమూర్తి పొందుపరిచారు. దీనిని గాంధి సాహిత్య ప్రచురణాలయం వారు ప్రచురించారు.

పారిపోతున్న లారీపై పోలీస్ కాల్పులు: ధాన్యం కైవసం

నెల్లూరు, డిసెంబరు 14: నూళ్లూరుపేట చెక్ పోస్ట్‌వద్దకు 6గురు తేదీన మద్రాసు వెళుతున్న లారీ ఒకటి అక్రమంగా ధాన్యం రవాణా చేస్తున్నట్లు అనుమానించబడినందున పౌర సరఫరాడిప్యూటీ తహసిల్దారు ఖుద్దూస్ దానిని ఆగవలసిందిగా సైగ చేశాడు. తాసీల్దారును, ఆయన సహాయకుని, అడ్డుతొలగమని లారీ డ్రైవరు వేగంగాదూసుకుపోయింది.

తాసిల్దారు ఆజ్ఞపై రిజర్వుడు కానిస్టేబుల్ నాగయ్య లారీ టైరుకు గురిపెట్టి రెండు విడతలు కాల్పులు జరిపాడు. అయినా లారీ తప్పించుకుపోయింది.

నూళ్లూరుపేటలో మకాం చేసివున్న సబ్ ఇన్‌స్పెక్టర్, డి. వై. ఎస్. పి. తదితరులు ఈ వర్తమానం అందుకొని, లారీని వెంటాడి తమిళనాడు రెడ్‌హిల్స్ వద్ద అపుచేసి 132 బస్తాల ధాన్యాన్ని స్వాధీనము చేసుకున్నారు. (డ్రయివరు పారిపోయాడు. ఎవరూ గాయపడలేదు. దర్యాప్తు జరుగుతోంది. (క)

22న సామూహిక సెలవు : రెవిన్యూ సిబ్బంది నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 14: తమ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందుకు రానందుకు నిరసనగా డిసెంబరు 22న సామూహిక సెలవు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూసర్వీసెస్‌అసోసియేషను నిర్ణయించుకొన్నది.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకుచెందిన రెవిన్యూ సిబ్బంది అందరూ ఇందులో చేరతారని సంఘాలఅధ్యక్షుడు శ్రీ ఎస్. ఎల్. ఎన్. చార్య వెల్లడించారు. సంఘ కార్యవర్గం విజయవాడలోసమావేశమై తమనిర్ణయంతీసుకొన్నది.

ప్రభుత్వం సమస్యలను పరిష్కరించని పక్షంలో సమ్మె చేయాలని కూడా సమావేశం నిర్ణయించింది.

వివిధ కేటగిరీల వేతన లోపాల సవరణ, ఫిర్కా కేంద్రాలకుకూడా ఇంటిఅద్దె చెల్లింపు విస్తరణ, రెవిన్యూ సిబ్బంది గృహ నిర్మాణానికి ప్రత్యేక కార్పొరేషను ఏర్పాటు, రెవిన్యూ శాఖనుసాధారణ పరిపాలనశాఖగా పేరుమార్పు మొదలగునవి వీరిసమస్యలు.

స్త్రీపై చిరుత దాడి

పీలేరు, డిసెంబరు 14: పుంగనూరు తాలూకా చౌడేపల్లి సమితికి చెందిన పాలమంద పల్లిళ్లపల్లెకు చెందిన తిమ్మక్క అను 50 సంవత్సరముల వృద్ధురాలు పాలాలదగ్గర గొర్రెలు మేపుకొనుచూ అన్నము తినుచుండగా మందలో ఒక గొర్రె పిల్లను చిరుతపులి అమాంతం ఎత్తుకొనిపోగా గమనించిన తిమ్మక్క ఏదో అరికిడని వెతుకుచూవెళ్లగా ఒక పొదవాటున వండాడబడిన గొర్రెపిల్ల కనబడినది. అమాంతం పొదలమాటు నుంచి చిరుతపులి తిమ్మక్క మీదపడి తన పంజాదెబ్బతో ఎడమ కన్నును, చాతిపై, రెండు చేతులపై గాయపరచి కుడికాలు బ్రొటనవ్రేలుకు తీవ్ర ప్రమాదాన్ని కలిగించినది.

ఆమె అరుపులు విని చెంతనున్న ఆమె కుమార్తె సిద్దమ్మ, కొద్దిమంది ప్రజలు ముందుగా ఏదోలే అని భావించినా కర్రలతో చిరుతను తరిమారట.

గాయపడిన తిమ్మక్కను ఎడ్లబండిలో పీలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.(క)

గమనిక

ఈ నెల 11 న "ఆంధ్రపత్రిక" లో ఎన్. టి. ఆర్. కు కదిరి కార్యకర్తల హెచ్చరిక వార్తలో శ్రీ వి. రామన్న చౌదరికి బదులుగా శ్రీ ఎన్. రామారావు అని చదువుకోవలసినదిగా కోరుతున్నాం.

ఆంధ్రసచిత్ర వారపత్రిక తప్పక చదవండి.

సి.పి.డబ్ల్యు.డి. హైద్రాబాద్

హైదరాబాద్ వద్ద గల ఇ. సి. ఐ. భవన సముదాయాన్ని నిర్మించుటకుగాను అగుటం రేటు టెండర్ను 22.12.82 నాడు మ. 3 గం. వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ నం. II సి. పి. డబ్ల్యుడి, హైదరాబాద్ వారిచే అందుకోబడి, నదరు టెండర్లు అదేరోజున మ 3 గం.లకు తెరువబడును. నిర్మాణపనులను అభివృద్ధి పర్చుట మరియు బల్క్ (Bulk) సర్వీసులు. ఎబ్ నెడ్: సెక్షన్డ్ ట్యాంకు నిర్మాణములు రాతి పని వరకు నీటిసరఫరా విస్తరణ అంచనా విలువ రు 31,041 నియమనిబంధనలు మరియు టెండరు పారములకై రు.20 మరియు అమ్మకం నన్ను (తిరిగి యివ్వబడదు) చెల్లించి ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు దాఖలు పర్చి తేదీ: 20-12-82 నాడు మ. 4 గం. వరకు పొందవచ్చును. పరిశ్రమైన తరగతిలో సి పి. డబ్ల్యుడి. కి చెందిన కాంట్రాక్టర్లుతాము గత యిదు యేండ్ల కాలములో ఒక్కొక్కటి కనీసం రు 40000/ విలువ గల మూడు పనులు సంతృప్తికరంగా పూర్తిచేసినట్లు తగిన అధికారులనుండి ఇచ్చిలమైన నిదర్శనం దాఖలు పర్చినవుడే టెండరు పారములు జారీ చేయబడును.

davp 6.5(1611)/82

యాత్రలు

గంగాసాగర్ యాత్ర 5.1.83 రోజున భద్రాచలం, పెనుగొండ, రాజమండ్రి, అప్పన్నపురం, విశాఖపట్నం, సింహాచలం, పూరి, భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్, గయ, బుద్ధగయా, కాశి, ప్రయాగ, చిత్రకూట పర్వతం భోజన ఫలహారములతో రు. 675/- దినములు 21. అర్హులైనవారు: లింగ వెంకటయ్య గుప్త, C/O బార్లు అంజయ్య. సికింద్రాబాదు, పోస్ట్: 42289.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

"పర్యవేక్షణ గల బి. టి. ఇ. వద్ద పర్మనెంట్ పద్ధతిలో పనిచేయుటకుగాను ఎం. ఇ. ఎస్/సిడబ్ల్యుడి/సి.పి.డబ్ల్యు.డి/రైల్వేల జాబితాలో గల నిరిక్షైన తరగతి కాంట్రాక్టర్ల నుండి 20 డిసెంబరు 1982 నాటి వరకు సీలు ఇంజనీరు, డ్రైయింగ్ మరియు ఎస్టిమేట్స్ బోర్డు, 9 ఐఆర్ సిడి ఏరియా, కంటోన్మెంటు పొలం పోస్టు, విశాఖపట్నం-530008 వారికి చేరునట్లుగా పంపిన ఇరిదు రు. 9.70 లక్షలు, దరఖాస్తు రు.12,500 ఇతర వివరాలకై 8 డిసెంబరు 82 నాటి ఇండియన్ ట్రేడు జర్నల్ చూడ గలదు.

davp 683(1112)/82

కంపెనీ లా బోర్డు (బెంచ్) రూల్స్ 1975 యొక్క రూల్ 36 (1)(i) క్రింద నోటీసు

1982 నవంబర్ 25 వ తేదీన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో అంగీకరించిన తీర్మానం ప్రకారం కంపెనీయొక్క వ్యాపకలాపాలు విస్తరింపజేయుటనిమిత్తై కంపెనీ లా బోర్డ్, సదరన్ జోన్, చెన్నయ వారి హైదరాబాదు కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ లిమిటెడ్, 3-4-317, కాచిగూడ మార్కెట్, సికింద్రాబాదు వారిచే అనుమతి పొందుటకు దాఖలు చేయబడిందని ఇందు మూలముగా నోటీసు యివ్వడమైనది. ఈ మెమొరాండంనకు తలపెట్టిన మార్పులు ద్వారా ఏ వ్యక్తి ఆసక్తికైనా నష్టం వాటిల్లే పక్షంలో వారు ఈ నోటీసు ప్రచురింపబడిన తేదీ నుండి 21 రోజులలోగా పంపి ఆఫీసువారికి తెలియజేయవచ్చును.

బోర్డువారి ఉత్తర్వులో,
(సం) బద్రీవిశాల్ పిట్టి
మేనేజింగ్ డైరెక్టర్.

సికింద్రాబాదు, తేది 25.11.82

డి. ఆర్. గోయెంకా

జూనియర్ & డిగ్రీ శ్రీల కళాశాల

తాడేపల్లిగూడెం-534 101

వ. గో. జిల్లా

ఈ దిగువ నుదహరించిన ఉద్యోగములకు స్త్రీ అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. (షె.కు., బి.సి.లకు) పోటెన్ కాంపిటీషను కూడా గలదు.

1. జూనియర్ లెక్చరర్ — ఇంగ్లీషు
2. ఫిజికల్ డైరెక్టర్
3. లైబ్రేరియన్
4. జూనియర్ లెక్చరర్ — హిస్టరీ
5. జూనియర్ లెక్చరర్ — తెలుగు
6. జూనియర్ లెక్చరర్ — ఎకనమిక్స్
7. జూనియర్ లెక్చరర్/ లెక్చరరు — కామర్సు

అర్హతలు: జూనియర్ లెక్చరర్స్— M.A / M.Com. నందు 50% మార్కులు

లెక్చరర్ —ఇంటర్, డిగ్రీ, పోస్ట్‌గ్రాడ్యుయేషన్‌నందు 55% మార్కులు.

10 రూపాయలు మని ఆర్డరు కట్టడం ద్వారా గాని, 10 రూపాయలు కళాశాల కార్యాలయమున చెల్లించిగాని, దరఖాస్తు ఫారములు 21.12.82లోపున పొందవచ్చును. పూర్తిచేసిన ఫారములు 20.12.82లోపున పంపవలెను.

చామర్తి సుందరకామేశ్వరరావు,
కరస్పాండెంట్.

నోటీసు

ఎంసిఏ కెమికల్స్ లిమిటెడ్ యొక్క సభ్యులకు 1956 కంపెనీల చట్టములోని సెక్షన్ 640-బి క్రింద ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా శ్రీ ఏ. సుదర్శనంద్ర బోడ్ మ శ కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగాను, శ్రీ వై. వి. రాఘవ రావును హోల్‌టైం డైరెక్టరుగాను నియమించుటకు కేంద్ర ప్రభుత్వ అనుమతి పొందుటకై ఈ కంపెనీ కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు చేస్తున్నది.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు,
ఎంసిఏ కెమికల్స్ లి॥
నెం. 4-1-1233/2-ఇ,
సుభోదయా ఆర్కేడ్స్, బోగుల్‌కుంట,
హైదరాబాదు-500001.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్

సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

ఈ క్రింద గల పనులు చేయుటకుగాను సి పి డబ్ల్యు డి, ఎం ఇ ఎస్, రైల్వేలు మరియు రాష్ట్ర పి. డబ్ల్యు డి. కు చెందిన నిరిక్షైన తరగతి కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి.

1. టెండరు నోటీసు నెం. CE D / CNE / 37/82-33 తేది 20-11-82.

పని పేరు: ఏ. ఎస్. ఎల్. వి. శ్రీహరికోట వద్ద నరసరా మరియు వైరింగ్, ఎం. వి. స్విచ్‌గేర్ సరఫరా మరియు స్థాపన, సర్వీసు స్ట్రక్చర్‌నకు కేబులింగ్ మరియు ఎర్థింగు. సుమారు విలువ రు. 12.18 లక్షలు. పని పూర్తి చేయవలసిన కాలం: 16 నెలలు.

2. టెండరు నోటీసు నెం. CE D/CNE / 38 / 82-83 తేది 20-11-1982.

పని పేరు: శ్రీహరికోట వద్ద గల ఏ. ఎస్. ఎల్. వి. యొక్క సర్వీసు స్ట్రక్చర్‌నకు క్రీమ్ రూము, ఎయిర్ కండిషనింగ్ మరియు వెంటిలేషన్ ఏర్పాటుచేయుట. సుమారు ఖరీదు: రు. 21.50 లక్షలు. పని పూర్తి కాలం: 16 నెలలు.

నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంటును (1) అయిటమునకు రు. 75 లు మరియు 4½% అమ్మకం పన్ను చెల్లించి, (2) వ అయిటమునకు రు. 71 లు మరియు అమ్మకం పన్ను 4½% వంతున చెల్లించి సరియైన అంతర్గత కాంట్రాక్టర్లుగా నిబంధనలు దాఖలు పరచు తేది 15-12-1982 నుండి 7-1-1983 వరకు ఉ. 10 గం & సా. 4 గంటల మధ్య కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట-524124 నుండి పొందవచ్చును. పోస్టు ద్వారా టెండరు డాక్యుమెంట్లు జారీ చేయవలసిందిగా కోరు అభ్యర్థనలతో మనియార్డరును గాని లేదా అక్రెడిటెడ్ ఆఫీసర్-II, సి. ఇ. డి. శ్రీహరికోట వారి పేర్న డిమాండు డ్రాఫ్టును గాని పంపవలెను. తపాలా రుసుంలో అందక పోయినా / ఆలస్యముగా అందినా డిపార్ట్‌మెంటు బాధ్యత వహించదు. టెండర్లు, కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగు డివిజను, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేసు, శ్రీహరికోట వారికి తేది 12-1-83 నాడు మ. 3 గంటల వరకు అందుకోబడి అదే రోజున మ. 3 గంటల తర్వాత హాజరైన టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. ధరావత్తు సొమ్ము (1) వ అయిటమునకు రు. 20000, మరియు (2) వ అయిటమునకు రూ. 20000 లను టెండరు డాక్యుమెంట్లలో నిర్దేశించి పునః వద్దతిలో టెండరులో పాటు పంపవలెను. లేనిపక్షంలో టెండర్లు తిరస్కరించబడ గలవు.

davp 643 (210)/82

శ్రీ బాలాజీ జూనియర్ కళాశాల

గుట్ట్రకిందరాచపల్లె

రాయచోటి తాలూకా, కడప జిల్లా,

కావలెను

శ్రీ బాలాజీ జూనియర్ కళాశాలకు ఈ దిగువ పేర్కొన్న ఉద్యోగములకు అర్హత గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి :

I. జూనియర్ లెక్చరర్స్ :—
1) ఎకనామిక్స్ – 1, 2) ఫిజిక్స్ – 1,
3) తెలుగు రెండవ పేపర్ (రిజర్వుడు- షె. తె.) – 1,
4) హిందీ – 1, 5) ఇంగ్లీష్ – 1.

II. 1) ఫిజికల్ డైరెక్టర్ – 1. 2) లైబ్రేరియన్ – 1.

III. క్లార్క్స్ :— 1) సీనియర్ గుమాస్తా – 1,
2) జూనియర్ గుమాస్తా – 1, 3) టైపిస్ట్ – 1,
4) లాబ్ అసిస్టెంట్స్ – 2, 5) రికార్డు అసిస్టెంట్ – 1
6) అటెండర్ – 1.

గమనిక :— ఈ ప్రకటన వెలువడిన పది రోజులలో అభ్యర్థులు వంపు దరఖాస్తులతో పాటుగా అర్హత ధృవ పత్రములు కూడా జతపరచి పంపవలెను.

కరస్పాండెంట్

Andhra Pradesh State Electricity Board

విజ్ఞప్తి

1983 జనవరి 5 వ తేదీనాడు జరుగవలసియున్న శాసన సభల ఎన్నికల నిర్వహణ గురించి రాష్ట్రప్రభుత్వం అతి ముఖ్యమైన కార్యకలాపాలలో నిమగ్నమయి వుందని తెలిసి వుండి కూడా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డులోని గుర్తింపబడిన రెండు యూనియనలు నమ్మె నోటీసు యిచ్చాయి.

దేశంలో మంచి వేతనపు స్కేళ్లు, వివిధ రకాల అలవెన్సులు పొందుతున్న ఉద్యోగులలో విద్యుత్మండలి ఉద్యోగులు కొందరు ఈ వాస్తవంతో నిమిత్తం లేకుండా, అక్రమ సమ్మెలకు పూనుకునేట్లు బోర్డు ఉద్యోగులను తప్పు దోవ పట్టించేందుకు యూనియన్‌లు ఎంత తరచుగా ప్రయ

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. కార్తీక బ. అమావాస్య : బుధవారం

1982వ సం. డిశంబరు 15 బుధవారం, బ. అమావాస్య : వ. 2.48, జ్యేష్ఠ : వ. 3.54, వర్జ్యం : రా. 12.52 మొదలు 2.40 వరకు.

1982వ సం డిశంబరు 16 గురువారం, శు. పాడ్యమి : సా. 5.17, మూల : సా. 6.48, వర్జ్యం : సా. 5.00 మొదలు 6.48 వరకు. వర్జ్యం : తె. 5.38 మొదలు —

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు ।
నొరులకు నవి పేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
। మహాభారతము ।

శ్రీ దుందుభినామ సం. కార్తీక బ. అమావాస్య : బుధవారం

చీనా యాత్ర రద్దు

కీ. శే. డాక్టరు ద్వారకానాథ్ కొట్నీస్ స్మృతిచిహ్నంగా చీనాలో కొన్ని కార్యక్రమాలు జరిగితే వాటికి భారతదేశం నుంచి ముగ్గురు సభ్యులబృందం ఒకటి పంపుదామనుకున్నారు. శ్రీ భగత్, డాక్టర్ సుబ్రహ్మణ్యస్వామి, శ్రీమతి రాజేన్ నెహ్రూ ఈ బృందం సభ్యులు. భారతదేశంలో జన్మించి చీనాలో గొప్ప పేరు సంపాదించుకున్న వారిలో కీ. శే. డాక్టర్ కొట్నీస్ ఒకరు. చీనాలో అధికారంలో ఉన్నవారు ఆయన పేరుని నిలబెడుతూ ఉత్సవాలు జరపటం భారతీయులకి గర్వకారణం అనటంలో సందేహంలేదు. కాని, చీనా ప్రభుత్వంవారు హఠాత్తుగా భారతదేశం వ్యవహారాలలో కలుగచేసుకుంటున్నారనిపించే విధంగా వ్యాఖ్యలు చెయ్యటం వలన సుహృద్భావం కొంతయినా కుంటుపడుతోంది. ఆసియా ఆటలలో అరుణాచలప్రదేశ్ భారతదేశంలోని ఒక రాష్ట్రంగా ప్రదర్శించడం సరికాదని చీనావారు తమ బాతీయ వార్తాసంస్థద్వారా ఒక విమర్శని వెలువరించారు. ఈ విమర్శపట్ల నిరసనని తెలిపేందుకు ముగ్గురు సభ్యుల సంఘం చీనా యాత్ర రద్దు అయింది. అనధికార సుహృద్భావ సంఘం వేరే ఒకటిమాత్రం డాక్టరు కొట్నీస్ ఉత్సవాలకి వెడుతోందిట. ఈ సంఘటన దురదృష్టకరం అనుకున్నక తప్పదు. భారతదేశం పక్కనేఉన్న దేశాలలో చీనా, పాకిస్తాన్ ముఖ్యమైనవి. వీటితో సత్సంబంధాలు పెట్టుకొనడానికి ఎన్నో అడ్డంకులు వస్తున్నాయి. భారతదేశం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకల దేశం. పాకిస్తాన్, చీనాలలో నియంతృత్వాలు కొనసాగుతున్నాయి. ప్రచారంలో నియంతలకి ఉన్న వీళ్లు ఇతరులకి పొగాణుగా ఉండవు. వారు ఎప్పుడూ తమిదే పయి చెయ్యి అన్న విధంగా మాట్లాడగలరు. ప్రజాస్వామ్య వ్యవస్థకల దేశాలలో విభిన్న ధోరణులు వెలువడటమే కాకుండా సంజాయిషీ చెప్పుకునే పద్ధతే అధికంగా కనపడుతూ ఉంటుంది. ఇది నిజంగా బలహీనత కాదు. తాత్కాలికంగా నియంతలు గెలిచినట్లు కనిపించినప్పటికీ నియంతృత్వాలు క్షీణించిపోతూ ఉంటాయి. చిన్న విషయాలని పెద్దవిగా చూపించటంలోకూడా నియంతలకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి ఏది ఏమయినప్పటికీ భారతదేశం విదేశ విధానంలో న్యాయమయిన స్వప్రయోజనాలదే ప్రథమ స్థానంగా ఉండగలదు.

చ. ఎ. దే. సం. పరిస్థితి

చమురు లేక పెట్రోలుని ఎగుమతిచేసే దేశాలు కొన్ని ఒక సంఘాన్ని ఏర్పరచుకుని ధరలు తగ్గకుండా చూద్దామనుకుంటున్నామన్న సంగతి అందరికీ తెలిసినదే. పాశ్చాత్యదేశాలలో చమురువాడకం తగ్గడంతో లేదా పెరగటంతగ్గటంతో ఈ సంఘంవారు ఉత్పత్తిని అదుపులో ఉంచటానికి కృషి చేస్తున్నారు. 1982 మార్చిలో దైనందిన ఉత్పత్తి 175 లక్షల పీపాలు మించరాదని చ. ఎ. దే. సం. (ఓపెక్) వారు నిర్ణయించారు. వాస్తవానికి ఇది 190 లక్షల పీపాలు ఉంది. ఇది ఇలాగ ఉండగా ప్రపంచంలో ఈ సంఘానికి చెందని దేశాల పెట్రోలు ఉత్పత్తి బాగా అధికం అయి మొత్తం ప్రపంచంలో 50 శాతం కన్నా ఎక్కువగానే ఉంటోంది. అంటే, సంఘంవారి ఉత్పత్తికి గిరాకీ అనుకున్నంతగా లేదన్నమాట. సౌదీ అరేబియా, కువైట్ తమ సంఘం విధించిన పరిమితిలో ఉత్పత్తి చేస్తూ ఉంటే ఇరాక్, లిబియా, వెనెజులా ఎక్కువగానే తయారుచేసి అమ్ముకుంటున్నాయి. దీనివలన ధరలు మందగించే అవకాశాలు వృద్ధిపొందుతాయి. ఉత్పత్తి స్థాయిని నిర్ణయించటమే కాకుండా వెలని సయితం చ. ఎ. దే. సం. వారు నిర్ణయిస్తున్నారు. కాని, ఒక పీపాని 34 డాలరులకి అమ్మాలని వారు అంటే ఇరాక్ 28, 29, 31 డాలరులకే అమ్మివేస్తోందిట. ఇండొనేసియావారు కూడా తమ 'క్రూడ్' ధరని 47 సెంటుల నుంచి ఒక డాలరు పాతిక సెంటులదాకా కోసి అమ్ముతున్నారుట. పెట్రోలు వాడకం బాగా అధికం అయినప్పుడు ఈ పదార్థం యొక్క నిలువలు క్షీణించిపోతే ఏమి చెయ్యాలని కొందరు ఆందోళన చెందేవారు. చమురు ఎగుమతిచేసే దేశాలవారు తమ ధరలని బాగా పెంచటంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకి పెద్ద కుదుపు వచ్చింది. సుమారు ముప్పయి సంవత్సరాలకింద చెలామణిలో ఉన్న ఆర్థికాభివృద్ధి అందనాలు అన్నీ చెల్లాచెదరయిపోవటం ప్రారంభించాయి. దీని వలననే కావచ్చు చమురువాడకంలో పొదుపు ఉద్యమాలు మొదలయ్యాయి. ఇప్పుడు పెట్రోలు తయారీ దాని గిరాకీని మించినట్లు తోస్తుంది. అయితే, పాత కాలాలు తిరిగి రావటం కష్టం. బొగ్గు, అణుశక్తి, సౌరశక్తి వగయిరాల మీద పరిశోధన చురుకుగా జరుగుతోంది. ఇదీ మంచిదే. ఇంధనాల వినియోగంలో దుబారా వాంఛనీయం కానే కాదు.

కాంగ్రెస్‌నే ఎందుకు బలపరచాలి?

మనకు స్వాతంత్ర్యం వచ్చి 35 సంవత్సరాలైనా దేశంలో జీవితనం పోలేదనీ, నిరుద్యోగులు పెరుగుతున్నారనీ అంతగొండితనం, స్వార్థం వగైరాలు పెరిగిపోతున్నాయనీ, పీటవ్రింటికీ ఏకైక కాంగ్రెస్ పార్టీ పాలనే కారణమనీ అన్ని రకాల ప్రతిపక్షాలూ గోజా తెగిన్లు గట్టుకొని విరామం లేకుండా గోల చేస్తూనే వున్నాయి, కాబట్టి కాంగ్రెస్ పాలన వనికి రాదనీ, దాన్ని పుట్టుపెట్టాలనీ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తూనే వున్నాయి.

అప్పుడప్పుడు కేరళ, బెంగాలు రాష్ట్రాలంటివి ఇతరుల పాలనలో వున్నా, రెండువుర సంవత్సరాలు కేంద్రం కూడా జనతా పాలనలో వున్నా మొత్తమీద కాంగ్రెస్ పాలనలోనే దేశం వుండేది నిర్వివాదాంశం! అయితే 35 సంవత్సరాల్లో కాంగ్రెస్ సాధించిన దేమీ లక్ష్యాలు కావు. ప్రపంచంలో ఏ దేశం చేయలేనిది పెద్దపెద్దకార్యాలే కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది. 97 సంవత్సరాల బారీయు పార్టీకి తగిన ఘనకార్యాలనే అది సాధించింది.

గత 60, 70 సంవత్సరాల నుండి ఎన్ని విప్లవకర పార్టీలు దేశ విముక్తి కొరకు త్యాగాలు చేసినా, ప్రాణాలు బలి పెట్టినా, చివరకుగాంధి నాయకత్వంలో కాంగ్రెస్ పేరుతనే బ్రిటిష్ వారిని సాగనంపటం జరిగింది. ఇదే మొదటి ఘనవిజయం!! ఇది కూడా ప్రపంచంలో చీనాదీ, ఏ దేశంలోనూ జరగని విధంగా అహింసా విధానంలో, కేవలం సంప్రదింపులతోనే రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పాలించిన బ్రిటిష్‌వారు ప్రశాంతంగా మూటాముల్లే చంకన బెట్టుకొని పోయేట్లు చేసారంటే యీ గొప్పతనమంతా గాంధి, నెహ్రూలదెనని ఏ మాత్రం అనాటివిషయాలతో పరిచయం వున్న వారికైనా తెలుస్తుంది. ఇంత పెద్దదేశంఅంతటినీ పెద్దప్రభుత్వం చేతిలో నుండి విముక్తిని సాధించటం మాటలు కనివి నుయిది విషయం!

ఆలోచిస్తే, స్వాతంత్ర్యం రాగానే 550 మంది స్వతంత్రరాజులు దేశంలో కలిపివేసి మొత్తం చేశాన్ని ఒక్కటిగా క్రింద్రకు తెచ్చిన ఘనత మరి కాంగ్రెస్ ప్రభుత్వానిది కాక ఎవరిది? ఒకరాజారు నక్రవర్తిని తొలగించాలంటే లక్షలాది మంది హతమైతేనే గాని సాధ్యంగాలేదు.

కాని, అలాంటి రాజులే అయిన జయపూరు, వెస్టుపూరు, తిరువాన్కూరు, గ్వాలియరు, కాశ్మీరు, బరోడా, నైజాం మొదలైన 10,15 మందిపెద్ద పెద్ద రాజులో పాటు 500 పైగా రాజుల్ని ప్రజల్లో కలిపి వేసిందంటే ఏ దేశ చరిత్రలోనైనా, ఏ కాలంలోనైనా చూడగలమా? కాంగ్రెస్ లాంటి జరీయమైన జాతీయ పార్టీయే లేకపోతే ఒక్క రాజును కదిలించగలమా?

విన్న మొన్న వచ్చిన చోటా నాయకులంతా వచ్చి కాంగ్రెస్ ఏమి చేసింది? అంటూ రంకె వేసే వారికి కాంగ్రెస్ శక్తిని అంచనా వేయటానికైనా సాధ్యమవుతుందా?

కాంగ్రెసు పార్టీ నెహ్రూ నాయకత్వంలో పరిపాలన సాగించిన వెంటనే ఒక పెద్ద రాజ్యాంగ చట్టాన్ని చేసింది. దీనిలో కులమత విచక్షణ లేకుండా అందరికీ సమానహక్కులు కల్పించటమే గాకుండా వేల సంవత్సరాల నుండీ అణగదొక్కబడి వున్న స్త్రీ జాతికి పురుషులోపాటు అన్నిరంగాల్లో సమానహక్కులు కల్పించారు. పురుషులోత్తమానహక్కులు స్త్రీలకూ వుండాలనే క్లాజులు చర్చల్లోకి వచ్చినప్పుడు, హిందూ కోడ్ బిల్లును సవరించినపుడు రాజ్యాంగ పరిషత్తులోనూ, పార్లమెంటులోనూ వివరీతమైన వ్యతిరేకత ఎదురైతే నెహ్రూ వాటినంతటినీ చీల్చి చెండాడి స్త్రీలకెన్నో హక్కులు కల్పించాడు.

ఇక వోటింగు హక్కు విషయం వస్తే 21 సం. వెళ్ళిన ప్రతి ఒక్కరికీ వోటు హక్కును కల్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమే. దీని గొప్పతనం ప్రపంచ చరిత్ర తెలిసినవాళ్ళకే అర్థమవుతుంది.

1922 లో గాబోలు, స్త్రీలకు వోటు హక్కు ఇవ్వవలసిందన్న ఉద్యమాన్ని బ్రిటిష్ ప్రభుత్వం ఖాతరు చేయకపోతే ఒక మహిళ అసమ్మతి సూచకంగా గుర్రపు పందాలు జరిగే సమయంలో పరుగు పరుగున జరిగే వాటి కాళ్ళ క్రిందబడి నుగ్గునుగ్గై చనిపోయిన ఘోరాతి ఘోరమైన బ్రిటిష్ స్త్రీలకు వోటు హక్కు వచ్చింది.

అలాగే మాది ప్రజాస్వామిక రాజ్యమని పిల్చలు వాయించు అమెరికాలో 1932 వరకూ స్త్రీలకు వోటు హక్కు లేనేలేదు, యూదులకూ, నీగ్రోలకూ, అమెరికన్లలో సమానంగా వోటు హక్కు నేటికీ లేదు! కాని యీ విషయంలో ప్రపంచానికే ఆదర్శం మన నెహ్రూ ప్రభుత్వం. నెహ్రూ ప్రభుత్వం అని కావాలనే అంటున్నాను. నెహ్రూ లాంటి స్వచ్ఛమైన ప్రజాస్వామిక వాదియే లేకపోతే పై విషయాలు అమల్లోకి రానేరావు!

అంతేగాదు, అంటరాని వారిని చేసి నానాహింసల పాలు జేసిన మాలమాదిగ లనబడే నిమ్నజాతులకు 20 సంవత్సరాల పాటు రిజర్వేషన్ల పేరుతో రాజ్యాంగంలో వారికి హక్కును కల్పించింది కాంగ్రెస్‌వాలుగాక మరెవరు? ఆ హక్కు మూలంగా ఎంతో మంది హరిజనులు నేడు ఎన్నో ఉన్నత పదవులను అలంకరించిన వారున్నారు. అంటరానితనం నేడు శిక్షార్హం!!

అంతటితోనే ఆగకుండా సోషలిజం— అనగా ధనికుల బీదల మధ్య అంతరాన్ని తొలగించటం — రాజ్యాంగ లక్ష్యంగా పేర్కొనటం జరిగింది.

దాని కనుగుణంగానే దేశంలో వున్న రాజాల్నే గాక లక్షలాదీ వున్న జమీందారులను తొలగించి ఆ భూములను రైతుల పరం చేసింది, దేశంలో కెల్లా పెద్దవైన 14 బ్యాంకులను జాతీయం చేసి వందలాది శాఖలుగా వాటిని దేశం నలుమూలలా పంచి వేసింది, పెద్దపెద్దవందలూవేయూ యుకరాలున్న భూస్వాములని భూసంస్కరణల ద్వారా వారి భూములని పరిమితం చేసింది.

50, 60 కోట్లు జనాభా వున్న ఇంత పెద్ద దేశంలో ఇంతటి విప్లవాత్మకమైన మార్పులు ఒక్క కలం పోటుతోనే, కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందన్న సత్యాన్ని లోకజ్ఞానం వున్న వాళ్లెవరూ కాదనలేరు. ఈ పనులు చేయటానికే రష్యా, చైనా, వగైరా సోషలిస్టు దేశాల్లో ఆ రోజుల్లో రక్తం ఏరులై పారిందన్న విషయం కూడా విస్మరించటానికి వీలు లేనిది!

(ఇంకావుంది)

— తుమ్మల గోపాలకృష్ణయ్య

యుద్ధకాండ

మూలజోల పద్మనాభస్వామి

28 వ సర్గ

సత్యయోగమ యేగేన
మమైవ విదితోవారః
వాస్యశక్యం బలంరూపం
ప్రభావో వానుభావితుమ్ 16

ఒకమారు కిళ్లారా చూచిఉన్నానుకాబట్టి ఆ వానరునివృత్తాంతం చెప్పగలిగాను. మాబందువులుకూడా అక్షరంతప్పకుండా ఇప్పుడునేనుచెప్పినట్టే చెప్పారు- దానా దీనా చెప్పవలసేదేమంటే ఆ హనుమంతుని ఙఙవర్రక్రమాలు దేవదానవులకు కూడా భయంకరాలవి.... ఉన్నది ఉన్నట్టు అతడిబలమునూ, రూపశక్తినీ బుద్ధినైశితనమును, ఆత్మశక్తినీ చెప్పడం శక్యంకాదు

ఏషఆశం సతేలంకాం
ఏకోమర్దీతు మోజసా
యేనజాజ్వల్యతేఽసేవై
ధూమకేతుస్త థావ్యవై
లంకాయాం నిహతశ్చాపి
కథంవిస్మ రపేకపిమ్ 17

ఆనాడు లంకలో ఆ వానరుడు నీ జీవితానికి విప్లవచిహ్నముగా రగుల్చాల్సిన అగ్ని ఇప్పటికీ ఏ మూలనుంచో భగలూ పెగలూ చిమ్ముతూనేఉంది. మరిచిపోయావా అలంకాధూమకేతువును. అతడుఒక్కడే లంకను మర్దించడానికి ముందుకు ఉరుకుతున్నాడు. అంజనకొడుకు కనుక అంజనేయుడు- అనే పేరుకూడా అతనికి ప్రసిద్ధం....

(రాముడు)

యశ్చాసౌసోనం తరశ్శూరః
శ్యామఃసద్మ నిషేక్షణః
ఇక్ష్వాకూణా మతిరథః
లోకేవిఖ్యాత పౌరుషః 18
యస్మిన్నబలతే దర్మోయో
ధర్మం నాతివ ర్తతే
యో బ్రాహ్మమస్త్రం వేదాంశ్చ
వేద వేద విదాంవరః 19
యో బింధ్యాద్గ గనంబాణైః
మేదినీం వాపదారయేత్
యస్యమృత్యో రివక్రోధః
శక్రస్యేవ పరాక్రమః 20

ఇక యీ అల్లకల్లోలానికి ప్రధాన వ్యక్తిని చెప్పున్నానువిను. చూడు. నా చూపుడువ్రేలును పట్టిచూడు.

అతడు కూరులలో మొనగాడు. పద్మనేత్రుడు. శ్యామలగాత్రుడు- చూస్తున్నావా ? పౌరుషానికి పెట్టిందిపేరు. అతిరథుడు. ఇక్ష్వాకువంశానికి కీర్తి తెచ్చినవాడు.

ఏ అవస్థలోనూ అతనివినఙ్రయం ఉన్న ధర్మానికి చలనంలేదు. ధర్మాన్ని అతిక్రమించి అతడడుగువెయ్యడు. బ్రాహ్మాస్త్రం, వేదాలూ అతనికి అన్ని విధాలావశమైఉన్నాయి. వేదార్థాన్ని తెలిసిన విద్వాంసులలో అగ్రగణ్యుడు. బాణాలతో ఆకాశాన్ని భేదించగలడు. భూమినిచీల్చగలడు. అతనికోపం మృత్యువునకురూపం. పరాక్రమం ఇంద్రుడికి నొసటిబొట్టు.

(సశేషం)

ఆసియా క్రీడల గ్రామంలో మానబంగాలు

ఆసియా క్రీడలలో పాల్గొను క్రీడాకారులకు, పోటీలు తిలకించుటకు క్రీడాంగణములకు వచ్చు గౌరవ ప్రేక్షకులకు సహాయపడే అందుకు కొన్ని వందల విద్యావంతులైన అందమైన మహిళలను, పురుషులను "యువర్స్"గా ఆసియా క్రీడల నిర్వాహక సంఘము నియమించినది. వీరికి పోటీలలో, పాల్గొన్న మనదేశ క్రీడాకారుల కన్నా ఎక్కువమొత్తములోడబులెత్లించుటయే గాకనిలువైనదనున్నలు, సదుపాయములు చేయబడినవి. "యుషర్"అనగాఆంగ్ల ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో చర్చిలో కాని, థియేటర్ మొదలగు చోట్ల సీట్లు చూపించువాడు లేక ప్రవేశ ద్వారము వద్ద యుండు అధికారి కాని సేవకుడు అనవచ్చు. ఒకవ్యక్తి ముందు నడచుచు అజ్ఞాత వ్యక్తులను అతనికి పరిచయము చేయుట, దుబాసి అనవచ్చు. మనము పిలిచే వాలింటీర్‌కు మరొక పేరు 'యుషర్' ఇటువంటి స్త్రీ, పురుష 'యుషర్స్'ని అన్ని క్రీడాంగణములలో కొన్ని వందల సంఖ్యలో నియమించారు. ఆసియాక్రీడల గ్రామములో 500 మంది వరకు కలరు. వారిలో సగముకు పైగా మహిళలు. ఈ యుషర్స్ అనువాదకులకు తమ విద్యుక్త కార్యనిర్వాహణ కన్న విదేశ జట్ల క్రీడాకారులు అధికారుల అనుగ్రహము పొంది విదేశ వస్తువులు సంపాదనలో ఎంతో ఆసక్తి చూపారు. కాని వీరి బలహీనత కనిపెట్టిన కొందరు విదేశ క్రీడాకారులు మన మహిళ "యుషర్స్" అనువాదకులను 15 నుండి 20 వరకు చెరచేపట్లు ఆసియా క్రీడల గ్రామములో గల ఆసుపత్రిలో చికిత్స పొందినట్లుగా రికార్డు కాబడినది. ఇంకా అనేకము జరిగి యుండవచ్చని అనుమానము కలదు. వారు బయట స్పైనేటు వర్కింగ్ హోమ్‌లో చికిత్స కొరకు వెళ్ళినట్లుగా తెలియుచున్నది.

కాని ఆసియా క్రీడల నిర్వాహణ సంఘ అధికార పత్రిక 'ఆసియాడ్ క్రానికల్' డిసెంబరు 3వ ఆసియా క్రీడల 'గ్రామములో అశాంతి పరిస్థితి' అనే వార్త ప్రకటించుటతో సంచలనం ప్రారంభమవు అయినది.

డిసెంబరు 2వ ఆసియా క్రీడల గ్రామములో పురుషుల విభాగములో మనదేశ 22 సంవత్సరముల మహిళ ప్రమాద స్థితిలో తెలివి తప్పియున్న స్థితిలో ఇద్దరు సెక్యూరిటీ గార్డులు కనిపెట్టి ఆసియా క్రీడల గ్రామ ఆసుపత్రికి తెల్పగా ఆసుపత్రి ఆంబ్యులన్స్ వచ్చి ఆమెను తీసుకొని వెళ్ళినది ఆ స్త్రీ అట్టి స్థితికారణముముగ్గురు పైగా పురుషులు ఆమెను అనుభవించి యుండవచ్చునను అనుమానము కలదు.

ఆ మహిళ తూర్పు ఆసియా దేశజట్లకు 'ఇంటర్‌ప్రిటర్' (అనువాదకురాలుగా) పని చేయుచున్నది. ఆమెను సెక్యూరిటీ గార్డులు చూచినప్పుడు చీరచిరిగిపోయి, తలపై గాయము కలదు. తరువాత కొందరు ఆమెను కలుసుకొని యిందుకు కారణము ప్రశ్నించగా ఆమె జవాబు చెప్పుటకు నిరాకరించినది. ఆమె పురుషుల విభాగములో ఎందుకు రాత్రిపూట వెళ్ళులేపి వచ్చినది తెలియలేదు. గ్రామ అధినేతలు ఎట్టి ప్రకటనలో దీనిని ఖండించలేదు. నవంబరు 19వ ఆసియా క్రీడల గ్రామము ప్రారంభము అయినప్పటి నుండి యిటువంటివి అనేకము జరిగి యుండవచ్చు అను అనుమానము కలదు.

మరొక మహిళ ఒక ఉన్నత ప్రభుత్వ ఉద్యోగి కుమార్తె 'గైడ్'లాపనిచేయుచుండగా త్రివముగా గాయపరచబడి, స్పైనేటు హాస్పిటల్‌లో చేరినది. అనేకమందివిదేశ క్రీడాకారులుడ్యూటీలో గల మహిళలపట్ల చెడుగా ప్రవర్తించినట్లుగా తెలియవచ్చినది. దీనికంతకు కారణము మన మహిళా ఉద్యోగులకు విదేశ వస్తువులపై గల మోజు అని తెలియుచున్నది.

నవంబరు 19న ఆసియా క్రీడల 'కాగడ' తీసుకొని గురుబచన్‌సింగ్ రణధావ్ నెహ్రూ స్టేడియంలో ప్రవేశిస్తుండగా అది ఆరిపోగా, ఆసియా క్రీడల అధికారి ఒకరు తిరిగి వెలిగించారు. కాని అనేక పత్రికా విలేకరులు దీని గురించి తెలుపలేదు.

ఆసియా క్రీడలలో పాల్గొనుటకు వచ్చిన ఇరాన్ జట్టు నిర్వాహకులను అనేక విధములుగా బాధ పెట్టినది. మొదటలో ప్రారంభోత్సవము నాడు కవాతులో తాము మహిళల వెనుక కవాతులో పాల్గొనుటకు నిరాకరించారు. తమ శత్రువైన ఇరాక్‌తోపాటు కవాతులో యుండుటకు సమ్మతించలేదు. అప్పుడు పురుషుని "ప్లేకార్డ్" బాయ్‌గా నియమించారు. ఇరాన్, ఇరాక్‌ల మధ్య ఇండోనేసియా దేశము నడిచినది. ఇరాక్‌తో యుద్ధములో గాయపడిన వికలాంగుడైనఇరాన్‌కుచెందిన బాస్కెట్ బాల్ క్రీడాకారుడు మహర్‌దాద్ కవాతులో పాల్గొనుటకు చేసిన ప్రయత్నమును నిరాకరించబడినది.

ఇరాన్ జట్టు సారథి బహరమ్ అష్షర్‌బాద ఒక యింటర్వ్యూలో తాను మొదటగా 'ఇస్లాంపైనికలుమఆత్మాత్మ క్రీడాకారుఇమము' అని స్పష్టపరిచారు. కాని ఒలింపిక్ క్రీడలనిబంధనములప్రకారం క్రీడా పోటీలలో కుల మత భేదములు క్రీడారంగములో లేవు.

ముకరమ్.

లీకలు

15-12-1982 బుధవారం

శక సం॥ 1904 మార్గశీర్షం- 24

* మేషం : ఎంతో కొంతలో ఆశించిన జరుగనివ్యవహారం ఈదినం పూర్తయ్యేలా కగలదు. స్నేహితులవలన ఒకానొక వ్యాపారంలో ప్రగతి ఏర్పడగలదు.
* వృషభం : విద్యా విషయంలోగాని, రాజకీయపరంగాగాని, పెద్దరికంగాగాని మీకు మేలుచేకూరగలదు. చాలమందికి శుభవార్తశ్రవణంలోగాని చెప్పదగిన అంశం వస్తువాహనాలు సమకూర్చుకొనుటకు అనువైన దినము.
* మిధునం : అధికారంలో అభివృద్ధి ఆప్యాయతా పూర్వక పాంగత్యం, అనుకూలత ఉద్యోగవృత్తులలో చేకూరగలదనేనమ్మకం ఏర్పడగల దినం.
* కర్కాటకం : ఆదాయంగలదినం, చాలమందికి రాకపోలేనిదనం చేతికందే మార్గంగలదినం సాంఘికంగా కొందరకు గౌరవంపెరిగే మార్గమున్నది.
* సింహం : స్థిరచరాస్తులు క్రమాభివృద్ధి చెందగలవనేనమ్మక ఏర్పడగల దినం. అనుకూలురైనమిత్రులు మీకు తటస్థపడుతారు. ఒక్కవిషయంతో మేలుచేకూరి ఆనందంనమకూడుతుంది.
* కన్య : అనవసరంగా యితరుల కొరకు మాటపడవలసివస్తుంది. అధిక వ్యయానికి తప్పనిసరిగాదినం అకస్మాత్తుగా అవుతుంది. ఇబ్బందిలేక దినంగడుస్తుంది.
* తుల : మీమాటకు ఎదురుఉండదు. మీకు అందవలసినదనం చేతికిరానే వస్తుంది. మీ ఆధీనంలో. అభివృద్ధి కనిపిస్తుంది అభివృద్ధిదాయకదినమే.
* వృశ్చికం : శ్రద్ధాసక్తులతో మీరు చేయుప్రతికార్యం నెరవేరగలమార్గమున్నది, వయాజాల్లోకొందరు వస్తువులను పొగొట్టుకొనేఅవకాశంకూడా లేకపోలేదు.
* ధనుస్సు : సాయంకాలానికి ఒకానొక విషయమందు మేలు చేకూరనున్నది రాజకీయరంగంలో చాలమందికి ప్రతిపక్షహెచ్చే మార్గమున్నది.
* మకరం : వ్యాపారంలో మీకు పోటీపడేవారుంటారు అయినా అధికారులమూలంగా యిబ్బందులులేకుండా చూచుకోవాలి, రాజకీయంగా సదవకాశాలుంటాయి.
* కుంభం : అనుకోకుండా ఒకానొక మేలు చేకూరటం విలువగలవస్తువులు పేకరించుటకుఅవకాశం వ్యాపారంలో ప్రగతికి అనుకూలంగల దినం.
* మీనం : శ్రేయోదాయకమైన దినం. హటాత్తుగా ధనంచేతికంది, అవసరాలుతీరుతాయి. ప్రత్యర్థులను, ఓర్పుతక్కువవారిని ఒకకంట గమనించండి గ్రహించండి

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

తేళులు

పనికిరాని కబుర్లు చెప్పడం కాదు

అయ్యా, కాంగ్రెసు(ఐ) అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ఓట్లు జరగనిక్రితము చాలా వాగ్దానాలు చేసినది. ఆ వాగ్దానాలు అమలుపరచకపోగ ఇందిరమ్మ తరంగాదు. అలాంటి కబుర్లు రాజకీయంలోకి ప్రవేశించే మునుపు చెప్పి ప్రజలచేత ఓట్లు వేయించుకొని గెలవటం సహజంకాదు నందమూరి తారకరామారావు తప్పక చేయుదురు అని మా ప్రజల నమ్మకము.

జి. ప్రసాదు. కపిలేశ్వరపురం, ఉయ్యూరు తాలూకా (కృష్ణా)

చాలా అన్యాయం

అయ్యా, ప్రతి శుక్రవారం ఆంధ్రపత్రికలో రెండు వారములు జంధ్యాలవారి సమాధానాలు ప్రచురిస్తారు. కాని మరల రెండు వారాలనుండి దాసరిగారి సమాధానాలు ప్రచురిస్తున్నారు ఇది చాలా అన్యాయం. ఏది ప్రచురిస్తున్నారో అదే ప్రచురించాలి గాని రెండోది ప్రచురించకూడదు

కాపాని పార్థసారథి, కాపాని గణపతిరావుగారి కుమారుడు వేణువెన్న, నాళంవారి వీధి, మండపేట 533308.

గ్రంథాలయం అవసరం

అయ్యా మార్కాపురం తాలూకా మేజర్ పంచాయతీగా గుర్తింపబడియుండి, 8 వేల జనాభా కల్గియుండినటువంటి దోర్నాల గ్రామములో గ్రంథాలయ సౌకర్యము లేనందున ప్రజలు చాలా ఇబ్బందికి గురి అవుచున్నారు. ఈ పంచాయతీ చుట్టుప్రక్కల దాదాపు 20 గ్రామాలు కలవు. వీరందరు నిత్యావసర వస్తువులకు దోర్నాలకు వచ్చినపుడు పేపరు చదవాలంటే హోటళ్ళు, బార్బరు షాపులు ఆశ్రయించవలసిన గతి ఏర్పడివుంది.

కె. మధు, పి. దోర్నాల 523331.

ఎన్. సి. సి. కావాలి

అయ్యా, ఇచ్ఛాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్. సి. సి. క్లాస్‌లు ఏర్పాటు చేయవలసిందిగా ఆ శాఖాధికారి గారిని ప్రతికాముఖంగా కోరుచున్నాను.

పాతిల్లి విజయలక్ష్మి, 10వ తరగతి, ఇచ్ఛాపురం-532312.

వ్యక్తి ఆరాధన

అయ్యా తెలుగుదేశం పార్టీ అసలు రంగు ఏమిటి ? అనే శీర్షికతో శ్రీమతి బి. సుబ్బలక్ష్మమ్మగారు వ్రాసిన వ్యాసాంశములు చదివినాము. ఒకే వ్యక్తి ఆరాధన ప్రాముఖ్యం ప్రమాదకరము అన్నమాట నిజము

జాతీయ పక్షమైన బి. జె. పి. వంటి నికాయితీగల ప్రతిపక్షం తెలుగు దేశానికి జోహారు అనడం ఎన్నటికీ జరగదు అయితే దేశంలో కాంగ్రెసు (ఐ)ని తుడిచిపెట్టే ముఖ్య ఆశయంతో ప్రతిపక్షాల సమష్టి పోరాటములో అన్ని ప్రతిపక్షాలు అవగాహనకు రావాలి. ఎన్. టి. ఆర్. అయినా ఈనాడు ఎకదమ్ ముఖ్యమంత్రి కావాలనే దురాశకో ఉండతగదు.

"కోపంతో తన్నగా బూర్లిగంపలో పడినట్లు" ప్రతిపక్షాల అనైక్యత. కాంగ్రెసు (ఐ)కి మేలు చేకూర్చేదే కాకుండ దూరుకోవాలి.

జయప్రకాష్ నారాయణవలె ఎన్. టి. ఆర్. ఎన్నికల్లో పోటీచేయకుండా సారథ్యం వహించడమే సర్వోత్తమము.

ఆకొండి రాజారావు ఆకొండివారి వీధి, పిఠాపురం (తూ. గో.)

అడా ? మగా ?

అయ్యా ఆలిండియా రేడియోలో వార్తలు ప్రసారం చేసేటప్పుడు "వార్తలు చదువుతున్నది" ఫలానా అని ప్రకటిస్తున్నారు ఆ ప్రకటించిన వారిలో స్త్రీ, పురుషులు - ఉభయులూ ఉండగా స్త్రీతోబాటు పురుషుడుకూడ "చదువుతున్నది" అంటున్నాడు. తెలుగులోనూ ఉన్న అవ్యవస్థకూడ దీనికి కారణం అని నేను అంగీకరిస్తాను. కాని స్త్రీ, పురుషులమధ్య భేదం సూచించటానికి అవకాశం ఉంది. దీనిని ఉపయోగించుకొని "చదువుతున్నవారు" (పురుషులు) "చదువుతున్నది" (స్త్రీలు) అనవచ్చుగదా! లేదా ఉభయులూ సమానులే అని భావిస్తే, "చదువుతున్నవాడు" అని చెప్పవచ్చుగదా! ఆలిండియా రేడియోలోనే కన్నడ వార్తలు ప్రసారం చేసేటప్పుడు "ఓదితురువవరు" ఫలానా అంటున్నారు. పురుషులకు ఈవిధంగా చెప్పుతున్నారు. "ఓదితురువవళు" అని స్త్రీలకు చెప్పుతున్నారేమో గమనించలేదు ఇది హిందూ సంప్రదాయం.

బండ్లపల్లె ఓబుల్ రెడ్డి, అశోక నగరం, తనంకపురం

చేర్చాలి

అయ్యా పాలిటెక్నిక్ విద్యార్థులను డిప్లొమా పూర్తి చేసిన తరువాత ఇంజనీరింగ్ కారేజిలో 3వ సెమిస్టరులో చేర్చుకుంటామని విద్యార్థులు సమ్మె చేసినప్పుడు విద్యాశాఖవారు ఉన్నతాధికారి సస్పెండ్ ఘాలను వేసియుండిరి వారు సిఫార్సును కూడా చేసియున్నారు. కాని ఆ సిఫారసును అమలు జరుపలేదు. విద్యార్థులు నిరుత్సాహంగా ఎదురు చూస్తూ ఉన్నారు.

కె. రామమన్నారెడ్డి, నెహ్రూనగరు జమ్మలమడుగు (కడప)

ప్రమ్యూనిసులకు సవాల్

అయ్యా, కమ్యూనిస్టు పార్టీలు ఒక ప్రక్క అధికారపార్టీని దింపాలంటూ, అధికారపార్టీకి సరియైన సత్తాగల "తెలుగుదేశం" వస్తే, దాన్ని బలప

సాహితీ వేత్తగా ఆచార్య వినోబా

నన్ను నేను సాహితీ వేత్తగా తలచుట లేదు. సాహిత్యమంటే నాకు ప్రేమ'' అని చెప్పిన వినోబా నిజానికి గొప్ప సాహితీవేత్త. వేదాలు మొదలుకొని నేటి పాశ్చాత్యసాహిత్యం వరకు జ్ఞానతృష్ణతో అధ్యయనం చేసిన మేధావి.

వినోబాకు రామకృష్ణపరమహంస అంటే మిక్కిలి లుబ్ధం. బాల్యంలోనే రామకృష్ణుని సాహిత్యాన్ని ఇంగ్లీషు, బెంగాలీ, మరాఠీ, భాషలలో అధ్యయనం చేశారు వినోబా. ఆయన వినోబాకు ఆధ్యాత్మిక గురువు. వినోబా సాహిత్యానికి పరోక్ష ప్రేరణ కలిగించింది రామకృష్ణుల సాహిత్యమే.

చిన్నతనం నుంచీ వినోబాకవిత్వం వ్రాసే వారు. కవిత్వం బాగా వ్రాశానని నమ్మకం కలిగిన తరువాత దానిని అగ్నిలో పడవేసే వారుట. ''యిలాగే నేను ఆకాలంలో వ్రాసిన కవితలన్నీ అగ్నికి అర్పించి వేశాను. అప్పుడు నామిత్రులు లాక్కుని వుంచిన నాల్గయిదు కవితలు మాత్రం యిప్పటికీ వున్నాయి. మిగిలిన కవితలన్నీ అగ్నికి ఆహుతిఅయ్యాయి'' అని ఒక ప్రసంగంలో అన్నారు వినోబా.

ప్రత్యక్షంగా తన తల్లి గారిజనన ఎంతో ప్రేరణని చిన్న తనంలో పొందారు వినోబా. ఆయన రచించి కొన్ని లక్షల ప్రతులు అమ్ముడైన ''గీతాయా'' గ్రంథానికి ప్రేరణ తన తల్లి వలననే కలిగిందని చెప్పారు వినోబా. వినోబాతల్లిగారు రోజూ పురాణ శ్రవణానికి వెళ్లేవారుట. సంస్కృతంలో వున్న గీత తనకు అర్థంగాకపోతే నేనే మంచి అనువాదం తెచ్చివ్వమని ఆమె వినోబాని కోరారుట. వినోబా గద్యాలను వాదం తెచ్చి యిస్తే, ఆమె పద్యానువాదం కావాలన్నారుట. కాని వినోబాతెచ్చిన పద్యానువాదం కష్టంగా వుండడంతో, ఇక తేలికయిన చేరే అనువాదా లేమీ లేక, ''నీవే స్వయంగా అనువాదం చేయరాదా? అని ఆమె తన తనయుని అడిగారుట. తమ వ్రాసిన గ్రంథానికి తన తల్లి వలన కలిగిన ప్రేరణ గురించి చెబుతూ మా అమ్మ చనిపోయినదనే సందర్భాల తరువాత మరాఠీలో గీత పద్యానువాదం చేయగలిగాను. దానికి ''గీతాయా'' అంటే గీతా మాత అని పేరు పెట్టాను. ఆపుస్తకం యిప్పుడు వారా గౌరవింపబడుతోంది. దీని కింత ఆదరం ఎందుకు లభించిందా అని లోచిస్తే నేనుమొదట్లో చేసినఅధ్యయనం, చిత్తశుద్ధి కారణాలనిపిస్తాయి. మాతల్లి ప్రేరణ వలనే నేనిని చేశాను'' అంటారు వినోబా.

సాహితీ శక్తి పరమేశ్వరశక్తితో సమానమంటారు వినోబా. తాను ప్రారంభించిన భూదానోద్యమానికి మైథిలీ శరణ్ గుప్త, లాలా శంకర మంత్రోపాధ్యాయ, వేణిపురాణీ, వంటి సాహితీవేత్తలు భూదానంతో బాటు ''వాగ్దానం''గూడా చేయడంతో తనఉద్యమం సఫలం వంత మవుతుందని తలచేవారు వినోబా.

రవీంద్రనాథ టాగూర్‌ను వినోబాదేవర్షిగా భావించేవారు. ''కాళిదాసు తరువాత భారతీయ సంస్కృతినిసమగ్రరూపంలో దర్శించి, సమగ్రరూపంలో వ్యక్తీకరించిన వారు రవీంద్రుడే'' అని వినోబా అభిప్రాయం. వినోబా రవీంద్రునితో సమానంగా బంకించంద్రుని, శరత్‌నిగూడా అభిమానించే వారు.

సాహిత్యాన్ని గురించి, సాహితీ వేత్తల గురించి, వినోబాకు నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. 1955లో బాతేశ్వర్ (ఉత్కళం) లో ఏర్పాటు చేసిన ఒకసాహిత్య సభలో ప్రసంగిస్తూ, ''కవి, విప్లవద్రష్ట క, ఖ, గ, ఘ, లు వ్రాసినంతనే కవికాలేరు. సుదూరభవిష్యత్తును,విప్లవకరమైనసమాజ ప్రపంచం పరికించలేని దాన్ని చూడగలిగిన వాడే నిజమైన కవి'' అన్నారు వినోబా. కవిజీవితం పవిత్రంగా వుండాలని, నిజాంతరాత్మ కలిగి వుండాలని, కవి నిరహంకారుడై వుండాలని, భావించేవారు వినోబా. వినోబాదృష్టిలో సత్యమే అసలైన సాహిత్యరసం.

వినోబాకు ఉషఃకాలమంటే వారాయిష్టం. బ్రాహ్మీముహూర్తకాలంలోనే లేచి, సూర్యోదయం వరకు, ధ్యానం చేసుకునేవారువినోబా. సంధ్యాసమయంలో ధ్యానిస్తే స్ఫూర్తి లభిస్తుందని గదా ప్రాచీనుల మతం. అదే వినోబా అభిప్రాయంకూడ. ''నాజీవితంలో నేను రచించిన ఉత్తమోత్తమ సాహిత్యానికి ప్రేరణ నాకు ఉషఃకాలంలోనే లభించింది''అంటారు. ''తెల్లవారు వేళ మేల్కొనేవాడు, మేల్కొన గలిగే వాడు, అందుకు వీలుగా నిద్రపోయే వాడూ—కవి'' అంటూ చమత్కరించే, వారు వినోబా.

వినోబా స్వయంగా కావ్యరచన చేయడమే గాక, ఎందరో కవులు వ్రాసిన కావ్యాలకు వీరికలు కూడా వ్రాశారు. ''దేవదూత్'' అనే గ్రంథానికీ, క్రిశోర్లేగారు వ్రాసిన ''జీవనగంగా'' అనే మరాఠీ కావ్యానికీ వ్రాసిన ప్రస్తావనలు చాలా ఉత్తమ సాహితీ విమర్శలుగా పరిగణిస్తారు.

అలాగే, ఎన్నో సాహితీ ప్రసంగాలుకూడా దేశమంతా చేశారు ఆచార్య వినోబా. యింత చేసినా—జీవితాంతం ఏమాత్రం ఆహంకారం లేని నిరాడంబర జీవితాన్ని గడిపారు వినోబా.

సాహితీ మూర్తిగా, బహుభాషా వేత్తగా వినోబా ప్రజ్ఞ అద్వితీయం. ఒకసంకసమాజ సేవ, మరోక వంక ఉద్యమ నిర్వహణ, ఏకాంతంలో ఆధ్యాత్మికధ్యానం, అందులోంచి ఉనికిపచ్చే, సాహితీ ప్రవంతి, యిలా బహు విధాల తేజోవంతమైనది ఆచార్య వినోబా జీవితం.

— అశ్వి ని

నర్సాపురం వై. ఎన్. కళాశాలలో జరిగిన ఎన్. సి. సి. (నౌకా విభాగం) శిక్షణ శిబిరం ముగింపు సభలో పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ బి. దానం ప్రసంగించినప్పటి పాటో

ఎన్నికల ఎత్తుగడ మాత్ర మే

గుంటూరు, డిసెంబరు 14 : గలదు 14 నుండి ప్రారంభించిన సంధ్యాహ్నం భోజనం, ఈదు 1 నుండి ప్రారంభించిన 190 పైనుండే బియ్యం కార్యక్రమాలు కేవలం ఎన్నికల ఎత్తుగడ మాత్రమే నని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ కలవాలపు కోటయ్య ఒక ప్రకటనలో విమర్శించారు. ఇవి ప్రజా సంక్షేమం దృష్ట్యా జరుపుతున్న కార్యక్రమాలు అనడం హాస్యాస్పదమని ఆయన అన్నారు.

పాటశాలలో 100 మంది విద్యార్థులుంటే 80 మందికే భోజనం పెట్టడం, చౌక రకం బియ్యం తగినంతగా సరఫరా చేయకుండా ఎదురు ముందు పస్తే వారికే కేటాయించమనడం హాస్యాస్పదంగా ఉన్నదని శ్రీ కోటయ్య అభిప్రాయపడ్డారు.

సక్రమమైన రీతిలో అమలు చేస్తే ప్రజలు హర్షిస్తారని, కాని స్వప్రయోజనాలకై మభ్యపెట్టి ఏవో అభివృద్ధి కార్యక్రమాలని ప్రచారం చేసుకుంటే ప్రజలు గమనించగలరని ఆయన హెచ్చరించారు. (స్వ.వి.)

గుత్తిలో వినోబాభావేకు శ్రద్ధాంజలి

గుత్తి, డిశంబరు14: గుత్తిరైల్వేస్టేషన్ బాలవాడి పాఠశాలలో జరిగిన స్వర్గీయ లోక్ వినోబాభావే శ్రద్ధాంజలి సభకు జిల్లా అధ్యవైశ్య సంఘాధ్యక్షుడు శ్రీ కె. సదగోపాల్ అధ్యక్షత వహించారు. సర్వోదయ వాయకుడు శ్రీ బి. గురప్ప ప్రసంగిస్తూ తాను గత జూన్‌మాసంలో ఆచార్య వినోబాభావేను సందర్శించినపుడు ఆయన చాలా ఆరోగ్యంగా వున్నారనీ సర్వోదయ సేవ, పనిపిల్లలసేవ, గోహత్య సేవ చేయాలని ఉపదేశించారనీ, తాను రచించిన గీతా గ్రంథాన్ని లిఖిత పూర్వకంగా వ్రాసి ఇచ్చారనీ ఇంతలోనే ఆకస్మికంగా ఆయన మరణవార్త వచ్చిందని అన్నారు. గుత్తి ఆర్. యస్ లోని ఉన్నత పాటశాలకు, ప్రాథమిక పాటశాలకు శ్రీ వినోబాభావే చిత్రపటాలను బహూకరించారు. హరిజన వాడ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రామలక్ష్మమ్మ మిగతా పాటశాలల ప్రధానోపాధ్యాయులు సమావేశంలో పాల్గొని వినోబాజీకి శ్రద్ధాంజలి ఘటించారు. రఘుపతి రాఘవ రాజారామ్ అను ప్రార్థనాగీతంతో సభ సమాప్తమయింది. (క)



చిత్ర సమీక్ష

తేరీ కసమ్

ప్రేమే లోకం ఆనందరస ప్రవాహం. ఆ లోకంలో కలతలుండవు. కన్నీళ్లుండవు. కానీ దాంపత్య జీవితం అలాంటిది కాదు. సుఖాల తీపితోబాటు కష్టాల చేదును ఆస్వాదించకతప్పదు. ఈజీవన ధర్మాన్ని తెలుసుకోలేక కష్టాలను కొనితెచ్చుకున్న ఒకయువతి కథ 'తేరీ కసమ్.'

దాలీ చాలా అందమైనవలవమ్మాయి. తనకు తల్లీ, తండ్రీసమస్తమూ రాకేష్ అన్నయ్యే. రాకేష్ డబ్బు బాగాగడించాడు. సంఘంలో పలుకుబడి వుంది. అల్లరిగా తిరిగే దాలీకి దీపక్ పాటలంటే ప్రాణం. దీపక్ అసలు పేరు టోనీ. దాలీ, టోనీలు ఒకే కళాశాలలో చదువుతుంటారు. టోనీయే దీపక్ అని దాలీకి తెలియదు. వారిద్దరిమధ్య గిల్లి కజ్జాలతోమొదలైన వ్యవహారం ప్రణయానికి దారి తీస్తుంది. రాకేష్ మొదట నిరాకరించినా చివరకువారి పెళ్లికి అంగీకరిస్తాడు.టోనీ అక్కశాంతిని వివాహం చేసుకోటానికికూడా రాకేష్ఒప్పుకుంటాడు. వివాహాలు జరిగిపోతాయి.

దాలీ కాపురానికి వస్తుంది.టోనీ తల్లి దగ్గుతో బాధ పడుతూ వుంటే దాలీకి అసహ్యమే కలిగింది గాని జాలి చూపలేదు. ఈ స్వల్పవిషయం చలికిచిలికి గాలివాన అయింది. దాలీ పుట్టినిల్లు చేరింది. అన్నయ్యకు తనపై వున్న మమకారాన్ని ఆసరాగా తీసుకొని తన వదినపై అభాండాలు వేసి పుట్టినింటికి గొంటిస్తుంది అయినా దాలీకి శాంతి లభించలేదు ఒక వైపు భర్తపై అనురాగం, మరో వైపు రోగిష్టి అత్తగారితో కలసి వుండలేక పోవటం—ఆమెకు అశాంతి మాత్రమే మిగిలింది. టోనీ మధుర గానాన్ని మరువలేకపోతుంది. టోనీ ఎక్కడ కచేరి చేసినా వెళుతుంది.

శాంతికి కుమారుడు జన్మిస్తాడు. రాకేష్ ఆనందపడినా చెల్లెలికోసం శాంతి దగ్గరకు వెళ్లలేదు.దాలీకారణంగా రెండుకుటుంబాలు దూరమయ్యాయి.

దాలీ తన తప్పు తెలుసుకోవటంతో కథ సుఖాంతమవుతుంది.

దాలీగా పూనమ్ ధిల్లాన్ అద్భుతంగా నటించింది పూనమ్ అపురూప లావణ్యం ప్రేక్షకులను సమ్మోహితులను చేస్తుంది టోనీగా కుమార్ గౌరవ్, రాకేష్‌గా గిరీష్ కర్నాడ్, శాంతిగా రంజీతా తుషాత్రలను చక్కగా పోషించారు.

ఎ. సి. త్రిలోక్‌చందర్ దర్శకత్వం ఎహించారు. ఆర్. డి. బర్మన్ శ్రావ్యమైన సంగీతం సమకూర్చారు.

— మధుర.

వెట్టిచాకిరినుండి విముక్తి పొందిన వారికి పునరావాసం

కుతుబ్‌షాహ్‌నగర్, డిసెంబరు 14: మహబూబ్‌నగర్ జిల్లాలో ఇంతవరకు 1518 మందికి వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులను విడిపించినట్లు వీరిలో 981 మందికిపునరావాస, ఆర్థిక సహాయ కార్యక్రమంక్రింద రూ. 5,18,710 ఆర్థిక సహాయం అంగీకరించినట్లు జిల్లా కలెక్టరు శ్రీ కే. కేబందరీనాథ్ తెలిపారు.

ఇప్పటి వరకు 537 మంది వెట్టిచాకిరి కార్మికులలో 328 మందికి వీడి ఆకుల సవరారు వెట్టిచాకిరి పునరావాస కార్యక్రమం క్రింద తమ స్వంతానికి నిల్లెదుని, 208మందికి భూపంపిణీ చేయడానికి రు. 3,38,100 ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. (హి.న.)

సిద్దిపేట ఉపాధ్యాయసంఘం

తెలంగాణ ఉపాధ్యాయసంఘ సిద్దిపేటశాఖకు అధ్యక్షులుగా శ్రీ జి. మధుసూదన్, ఉపాధ్యక్షులుగా శ్రీవెంకటేశ్వర రెడ్డి, శ్రీముత్యం రెడ్డి, కార్యదర్శిగా శ్రీ బి. నారాయణ, సహాయ కార్యదర్శిగా శ్రీ యు. ఎ. ఘని, కోశాధికారిగా శ్రీ కె. సర్వారెడ్డి ఎన్నికైనారు. (క)

సమితి యువజన సంఘ కార్యవర్గం

గట్ల మల్యాల సమితి యువజనసంఘం అధ్యక్షుడుగా శ్రీ ఎ. ధర్మారెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ వి. అయిలయ్య, కార్యదర్శిగా శ్రీ బి. వెంకటేశం, సంయుక్త కార్యదర్శిగా శ్రీ ఎ. బాపురెడ్డి, కోశాధికారిగా శ్రీ బి. సత్తయ్య ఎన్నికయ్యారు.

మంచినీటికొరత నివారణకు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు

నంగారెడ్డి, డిసెంబరు14: రాష్ట్రంలో మంచినీటి కొరతను శాయశక్తులా నివారించడానికి యుద్ధ ప్రాతిపదికపై చర్యలు గైకొంటున్నట్లు, కొత్త 20 నూత్రాల ఆర్థిక పథకంలో మంచినీటి సమస్యనుకూడా పొందుపరచినట్లు భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. జగన్నాథరావు తెలియ జేశారు.

మెదక్‌జిల్లా నర్సాపూరు తాలూకా, చిత్కుల్ గ్రామంలో రు. 1.8 లక్షల వ్యయంతో తలపెట్టిన రక్షిత మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపనచేస్తూ పేద పిల్లలకు విద్య నేర్పించడానికే ప్రాముఖ్యంగా మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టినట్లు తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని వినియోగించుకొని పేద పిల్లలు చదువుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సిరిపురం గ్రామంలో రు. 3లక్షల వ్యయంతో తలపెట్టిన మరో రక్షిత మంచినీటి సరఫరా పథకానికి కూడా ఆయన శంకుస్థాపన చేశారు. రు. 2.42 లక్షల రుణాలను ఆర్థిక సహాయపథకం క్రింద పాడి పశువులను ఎడ్లబండ్లను, గొర్రెమందలను కొనుక్కోవ డానికి బలహీన వర్గాలకు అందజేశారు.

50 మంది విద్యార్థులకు సౌకర్యం చేకూర్చగల 50 వేల రూపాయలవ్యయంతో నిర్మించిన వెనుకబడిన తరగతుల వసతి గృహానికి.లింగాపురం గ్రామంలో షెడ్యూల్డ్ తెగల విద్యార్థుల కోసరం నిర్మించిన భవనానికి కూడా మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ప్రధాన వ్యాపార కేంద్రమైనదపులతాబాద్ గ్రామాన్ని కలుపుతూ ఒక బస్ సర్వీసుకు కూడా ఆయన ప్రారంభోత్సవంచేశారు.

షెడ్యూల్డు కులాలకు చెందిన 25 కుటుంబాలకు మేలు చేకూరేలా లక్షరూపాయలవ్యయంలో తలపెట్టిన కోళ్ళపరిశ్రమనుదాయానికి కూడా ఆయన ప్రారంభోత్సవం చేశారు.

35 హరిజన కుటుంబాలకు లాభకంకిగేల లోర్పట్ల గ్రామంలో పశుగ్రాసం అభివృద్ధికి గాను గొట్టపు బావి పథకాన్ని మంత్రి ప్రారంభించారు.

జిల్లా కలెక్టరు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ రాను రాను వంటచెరకు క్రింద కట్టెలు దొరకక పోవచ్చుననీ, సాధారణ మానవుడికి కట్టెలు అందుబాటులో లేకుండా పోయేరోజులు ఎంతోదూరంలేదనీ,ఒక్కొక్క చెట్టు 7వేల రూపాయల ఖరీదు చేస్తుందనీ, ఇందులో ప్రభుత్వం 3 వేలరూపాయలు సబ్సిడీ ఇచ్చుకోవాల్సి వస్తుందనీ ప్రజలు గోబర్ గ్యాస్‌ను వాడడంప్రారంభించాలని అన్నారు.

నీటి ఎద్దడిఉన్న గ్రామాలన్నిటికీప్రస్తుత ఆర్థిక సంవత్సరాంతంలోగా రక్షిత మంచినీటిని అందించనున్నట్లు కలెక్టరుతెలిపారు.

మెదక్ గ్రామీణాభివృద్ధి సంస్థప్రాజెక్టు డైరెక్టరు శ్రీ ఎ. కే. కుట్టి మాట్లాడుతూ రుణాలు, ప్రభుత్వం అందిస్తున్న ఇతర సహాయ కార్యక్రమాలు అందుకొన్నవారు నమ్మకంగా పనిచేస్తే మరికొన్ని సౌకర్యాలు అందించడానికి వీలుంటుందన్నారు. (హి. న.)

శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల స్వర్ణోత్సవాలు

గుత్తి, డిశంబరు14: శ్రీకృష్ణదేవరాయ గ్రంథమాల స్వర్ణోత్సవ మహాసభలు ఈ నెల 27, 28, 29 తేదీలలో హిందూపురంలో పెద్దఎత్తున నిర్వహించబోతున్నట్లు ఆసంస్థ కార్యదర్శి శ్రీ కల్లూరు రాఘవేంద్రరావు తెలిపారు. ఈ సందర్భంగా భువన విజయం, రచయితల సమావేశం జానపద సాహిత్య సమ్మేళనం, యువకవి సమ్మేళనం కథానవల సాహిత్యంపై గోష్ఠిలో పాటు రాయలసీమ కవుల ముద్రిత, అముద్రిత పుస్తకచిత్రప్రదర్శనాలుఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెల్పారు.ఆయా రంగాలలో నిష్ణాతులైన రాయలసీమవాసులు ఆ సమావేశాలలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఆ సందర్భంగా ఒక ప్రత్యేక సంచికను కూడా వెలువరిస్తున్నట్లు చెప్పారు.

రాయలసీమలోని కవి పండితులను ప్రోత్సహించి వారి రచనలను వెలుగులోనికి తేవాలనే ధ్యేయంతో 1931 లో బళ్ళారిలో రిలకి స్థాపించబడిన ఈ సంస్థ 1957లో హిందూపురం కార్యస్థానంగా బలం పుంజుకొని అనేక గ్రంథాలను వెలుగులోకితెచ్చింది. రాయలసీమ రచయితల జీవిత విశేషాలువారి కావ్య పరిచయాలతో రాయలసీమరచయితల చరిత్రను మూడు భాగాలుగా వెలువరించారు. రాయలసీమ కథా రచయితల కథలను ఒక సంపుటంగా ప్రచురించి, రాయలసీమ కథా సాహిత్యానికి ఉన్నత స్థానాన్ని ఏర్పర్చుట, రాయలసీమలో ఒక గ్రంథ పంపిణీసంస్థను నెలకొల్పుట, అకాడమీ స్థాయిలో రాయలసీమ సాహితీ సమితిని స్థాపించి, సామూహిక ప్రయత్నంలో ఒక సాహిత్య చరిత్రను నడుపుట ఈ సంస్థ భవిష్యత్ కార్యక్రమాలని ఆయన వివరించారు. (క)

అమృతలూరులో తెలుగుదేశం కార్యాలయం

తెనాలి, డిసెంబరు 14: ఇక్కడికి 10 కి. మీ. దూరములో నున్న అమృతలూరులో తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తలు కలసి కార్యాలయం ప్రారంభము కావించారు.

ఈ కార్యక్రమమునకు, సమితి ''తెలుగుదేశం'' కో— అర్డినేటరు, ప్రస్తుత వామన గుంటపాలెం సర్పంచ్ శ్రీ యలవర్తి హైమారావు అధ్యక్షత వహించిరి.

గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ కె. రవీంద్ర మాట్లాడుతూ వేమూరు నియోజక వర్గ తెలుగుదేశం అభ్యర్థి విజయావకాశాలను గురించి, కార్యకర్తల నుద్దేశించి ప్రసంగించారు.

తమ పార్టీ గుర్తుఅయిన ''సైకిలు''పై 100 మంది యువకులు తెలుగుదేశం బ్యానర్లతో ప్రచారము సాగిస్తున్నట్లు తెలియ చేశారు.

అధ్యక్షునిగా శ్రీ కె. రవీంద్రబాబు, ఉపాధ్యక్షుడ గా శ్రీ వి. అరవిందబోసు, కార్యదర్శిగా శ్రీబన్నారాపూరిశివరామయ్య,కోశాధికారిగా శ్రీ ఆర్. నానారావులను ''తెలుగుదేశం'' గ్రామ శాఖగా ఏర్పాటు గావించారు.

శ్రీ విరాటపు అరవిందబోసు వందన సమర్పణ చేశారు.

సిటీ కాంగ్రెస్ (ఐ) ఆర్గనైజింగ్ కార్యదర్శులు

విజయవాడ, డిశంబరు 14 : విజయవాడ సిటీ కాంగ్రెసు (ఐ) ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా సర్వశ్రీ మంటికోటేశ్వరరావు, దమంబల్లిగ జోసెఫ్, వెన్నేపల్లి వెంకటసుబ్బారావులు నియమించబడినట్లు అధ్యక్షుడు శ్రీ చాంద్రాసి పోతన్నతెలియ జేశారు.

నందిగామ

నందిగామ, డిసెంబరు 14: నందిగామలోని పర్యావరణ సంఘం సర్వసభ్య సమావేశం చైర్మన్ శ్రీ జి. వెంకటరత్నం అధ్యక్షతనసమావేశమై రాష్ట్రవ్యాప్తంగా కులపిలుపునకై ఈ నెల 14 వ తేదీ అర్ధరాత్రినుండి నిరవధికంగా సమ్మె జరుపుటకు తీర్మానించడమైనది.

9, 10 తేదీలలో రిలే నిరాహారదీక్షలు జరుపుతారు. (క)

గట్ల మల్యాల బి.జె.పి. కార్యవర్గం

సిద్దిపేట, డిశంబరు 14: సిద్దిపేట తాలూకా గట్ల మల్యాల గ్రామంలో బి.జె.పి. అధ్యక్షుడుగా శ్రీ ఆర్. పరుశురాములు ఉపాధ్యక్షుడుగా శ్రీ టి. రాజయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. శ్రీనివాసరెడ్డి, కార్యదర్శిగా శ్రీ ఇ. సర్పంగరావు, కోశాధికారిగా శ్రీ కె. కనకయ్య ఎన్నికైనారు.

గట్ల మల్యాల బి. జె. పి. యువమోర్చా అధ్యక్షుడుగా శ్రీ ఎ. దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడుగా శ్రీ బి. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. వి. సర్పంహారెడ్డి, కార్యదర్శిగా శ్రీ వి. కనకయ్య, కోశాధికారిగా శ్రీ సి. హెచ్. బాల మల్లయ్య ఎన్నికైనారు.

గుంటూరులో ఎన్.జి.ఓ.ల నిరశన

గుంటూరు, డిసెంబరు 14: రాష్ట్ర జె. సి. ఎ. యు.పిలుపుమేరకు పట్టణంలోని యన్. జి. వో. ల 500 మందికి జిల్లాకలెక్టరు కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష జరిపారు. అనంతరం శ్రీ జె. జకరయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో వివిధ ఉద్యోగ సంఘవాయకులు శ్రీ యన్. సీ. గయాజు, శ్రీ పి. భూషణం,శ్రీ జి.మూర్యం,శ్రీ అం జి రెడ్డి, శ్రీ కె. లూథర్, శ్రీ పవమూ పూర్ణచంద్రరావు తదితరులందరూప్రసంగించారు. 15వ తేదీనుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తున్న ఉద్యోగుల నిరవధికసమ్మెకు సమాయత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. (వి)

కొత్తప్రభుత్వం ఏం చేయాలి?

రూ 25/ లు పారితోషికం పొందిన వ్యాసం

అనాదిగా వస్తున్న వ్యవహారం

ఎన్నికలతర్వాత ఏదో ఒకపార్టీనెగ్గి అధికారంలోకివస్తుంది. ఆతర్వాత మంత్రిమండలిని స్థాపన జరుగుతుంది. పదవులుదొరకని మంత్రులు ముఖ్యమంత్రిమీద తిరుగుబాటుచేస్తారు. ఆతరువాత చివరికి ఎలాగయితేనేం అందరికి పదవులుదొరికి తమ స్వలాభంకోసం పాటుపడుతుంటారు.... ఇది అనాదిగావస్తున్న వ్యవహారం.

ఇటువంటి ప్రభుత్వంవల్ల ప్రజలకుమిగిలే మేలుకన్న కీడే ఎక్కువ. ప్రజాసమస్యల్ని పట్టించుకోనిప్రభుత్వం మాకక్కర్లేదు ఇప్పుడు కొతగాఏర్పడబోతున్న ప్రభుత్వం క్రిందివనులుచేసి ప్రజలమన్నలను పొందితేచాలు.

1. స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి వికృతమవుతున్న నిరుద్యోగరాకాసి అంతమొందించడం.

2. ప్రజాధనాన్ని దుర్వినియోగ పర్చకుండఉండడం.

3. మంచినీటిసమస్యని (అన్నిజిల్లాలలోను) శాశ్వతంగా పరిష్కరించడం.

4. దోపిడీలు, హత్యలు, మానభంగాలు మొదలైనవాటిని చేసినవారికి కఠినశిక్షలు విధించడం.

5. లంచగొండితనాన్ని అరికట్టడం.

6. కరువు – వరదలు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడానికి తగినప్రయత్నాలు అమలుపరచడం.

7. అన్నదాతయిన రైతుకు చేయూతనివ్వడం.

పై విషయాల్ని అమలుపరచే ప్రభుత్వం అయితేంచే చాలు. ఇంకేం అవసరంలేదు.

— షేక్ హుస్సేన్‌పరీఫ్, సమిశ్రగూడెం.